ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—74083
Office—Three Lines—72126
Reg. H. 309.
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం * *

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్యాబినెట్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 14 8—00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు „ 2—00
కంపెనీ టెండర్లు, కోటేషనోటీసులు, „ 4—00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు (నర్ఖార్జీ అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

అధునాతనమైన
బటికా చేనేత ప్రింటెడ్‌లో
ఆకర్షణీయమైన కాంబినేషన్లు గల
చీరెలు
Diwali
తిలక్‌రోడ్, హైదరాబాద్ ఫోన్: 45975
(KHAN & SONS)

సంపుటి 8 : సంచిక 225 * సికిందరాబాద్ 24—5—1968 శుక్రవారం * 6 పేజీలు: 12 పైసలు

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి రేటు హెచ్చించవలసిన ఆవశ్యకత

కేంద్రంనుంచి అధికసహాయమివ్వాలని మంత్రి నారాయణరెడ్డి ప్రకటన

4వ ప్రణాళికావిధానంలో ప్రాంతీయవ్యత్యాసాల నిర్మూలనకు సూచనల లేమిపట్ల ఆందోళన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 23

నాలుగవ ప్రణాళిక రచనలో అనుసరించవలసిన విధానంలో ప్రాంతీయ వ్యత్యాసాల నివారణావశ్యకతను స్పష్టంగా పేర్కొనక పోవడంపట్ల రాష్ట్ర ప్రణాళికా ఎగుమతుల అభివృద్ధి శాఖలమంత్రి శ్రీ కె.వి. నారాయణరెడ్డి "ఆందోళనను" ప్రకటించారు

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మంత్రి ప్రాంతీయవ్యత్యాసాలమతగ్గించడానికి కేంద్ర పారిశ్రామిక రంగంలో పెట్టుపెట్టుబడులను "సాధ్యమగా" ఉపయోగించుకోవాలని అన్నారు. అదికనేస్తే తప్ప రాష్ట్రం వనరులను పెంచుకునే అవకాశాలు పరిమితంగా ఉంటాయని అన్నారు.

కేంద్ర ప్రణాళికకైనా రాష్ట్ర ప్రణాళికకైనా ప్రధానమైన సమస్య వనరుల సమీకరణ రాష్ట్రం తన వనరులను అభివృద్ధి పరచుకోడానికి శాయశక్తులా కృషి చేస్తుంది కాని కొత్త పన్నులు విధించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అవకాశాలు చాలా పరిమితమైనవి. సర్దుబాట్లకు అవకాశం ఉన్న పన్నులన్నీ కేంద్ర పరిధిలో ఉన్నాయి అని ఆయన అన్నారు

ఈ పరిస్థితిలో రాష్ట్ర ప్రణాళికా విధానాన్ని గురించి చర్చించినట్టయితే వ్యవసాయ రంగానికి సంబంధించినంత వరకు జాతీయ స్థాయిలో నిర్ణయించిన శాతం అభివృద్ధి రేటును సాధిస్తూనే రాష్ట్రం పారిశ్రామికంగా ఇంకా ఎక్కువ రేటున అభివృద్ధి సాధించాలి. కాని పారిశ్రామిక రంగంలో అభివృద్ధిని హెచ్చించడానికి రాష్ట్రం చేయగల కృషి స్వల్పం. కనుక కేంద్ర పెట్టుబడుల విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తోడ్పాటులన్నారు.

తొలుత రాష్ట్ర వాటుగవ ప్రణాళికా ముసాయిదా రూపొందించినప్పుడు రాష్ట్రంలో అందుబాటులోఉన్న వనరులకు కేంద్రం వాగ్దానంచేసిన సహాయాన్ని ప్రణాళికాశాఖలో కొత్త పన్నుల ద్వారా సేకరించగలమని ఆశించిన మొత్తాన్ని దృష్టిలో ఉంచుకొని 522 కోట్ల ప్రణాళికాపెట్టుబడిని నిర్ణయించుకోవడం జరిగింది. ఇందులో 280కోట్ల రూపాయలు కేంద్రసహాయంగాను 242 కోట రూపాయలు రాష్ట్ర వనరులనుంచి, 80 కోట్ల రూపాయలుకొత్త పన్నులద్వారా సేకరించేమొత్తమనిన్నీ అమకోవడం జరిగినది

ఇప్పుడు నాలుగవ ప్రణాళికకు కొత్తగా పెట్టుబడిని నిర్ణయించేటట్లయితే రాష్ట్రంలో కొత్త పన్నులేవి విధించడానికి అవకాశంలేదన్న విషయం గుర్తుంచుకోవాలి. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తున్నారు గనుక పెట్టుబడి అట్టే అవసరంలేదు. కాని ఇదివరకు ఈ రంగంలో సాధించిన అభివృద్ధి రేటు మూడు శాతమే గనుక దాన్ని ఐదు శాతానికి పెంచడానికి మార్గాలు కనిపెట్టాలి

పారిశ్రామికాభివృద్ధి రేటు

ప్రతి పారిశ్రామికరంగంలో 8నుంచి 10 శాతం అభివృద్ధి "సాధ్యమేన"ని మంత్రి అన్నారు. కాని ప్రాంతీయ వ్యత్యాసాలు తగ్గాలంటే ఈ రేటు ఇంకా ఎక్కువ ఉండాలి. పారిశ్రామిక, ఖనిజ సంపదాభివృద్ధిద్వారా రాష్ట్రంలో తలసరి ఆదాయాన్ని పెంచడం అవసరం.

నాలుగవ ప్రణాళిక రచనలో అనుసరించే మరో ముఖ్య విధానం విశేషీకరణ ప్రణాళిక రచనలోను అమలు జరపటంలోనూ కూడా వికేంద్రీకరణ విధానం అవలంబిస్తారు, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా అభివృద్ధి మండలులను ఏర్పాటు చేశారు అని. ఈ వికేంద్రీకరణలో తోడ్పడతాయి.

ప్రణాళికకు సంబంధించిన వివిధ సమస్యలను పరిశీలించడానికి అంశాల వారీగా అధ్యయన బృందాలను ఏర్పరుస్తారు. రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి నిర్దిష్టంగా ఎత్తుకుంటుందో చెప్పాలంటే, మనవనరులు కేంద్రమండి లభించే సహాయం ఎంతఉంటుందో కచ్చితంగా తెలిసేదాని తెప్పడం కష్టమని ఆయన అన్నారు.

జాతీయ స్థాయిలో ఎగుమతులను మేటా 7 శాతం చొప్పున పెంచడం లక్ష్యంగా ఉన్నదని, మహారాష్ట్రానికి సంబంధించినంతవరకు 1970-71 వాటికి ప్రస్తుతపు 45 కోట్ల 90 లక్షల ఎగుమతులను రెట్టింపుచేయడం లక్ష్యంగా నిర్ణయించుకొన్నామని ఆయన చెప్పారు.

గత 17వ తేదీన పూనాలోని భండార్కర్ ప్రాచ్య పరిశోధనా సంస్థ స్వర్ణోత్సవాలకు రాష్ట్రపతి జాకిర్ హుసేన్ అధ్యక్షతవహించినదృశ్యం

శాంతిచర్చలు విఫలం కావచ్చునని హారిమన్ అంగీకారం

పారిస్, మే 23 (ఎ.పి)

వియత్నామ్ శాంతి చర్చలు విఫలం కావచ్చునని చర్చలలో పాల్గొంటున్న అమెరికా ప్రతినిధి వరం అధ్యక్షులు శ్రీ అవెరెల్ హారిమన్ అంగీకరించారు ఉత్తర వియత్నామ్ ప్రతినిధి రియూ చర్చలు విఫలం కావచ్చునని నిన్న చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ హారిమన్ ఆ ప్రకటన ఒక బెదిరింపుగానేను భావించడం లేదు అని అన్నారు. శాంతి చాడులను నిరమిస్తూ అమెరికా చూపుతున్న నిగ్రహాన్ని ఉత్తర వియత్నామ్ దుర్వినియోగం చేస్తున్నదని, చర్చల భారాన్ని తమ బలం పెంచుకోవడానికి హనోయ్ యత్నిస్తున్నదని అమెరికా భావించినవాడు చర్చలు విఫలం కాక తప్పదనే ఆయన అన్నారు.

జాన్సన్ హెచ్చరిక

వాషింగ్టన్;— శాంతి చర్చల కాలంలో కూడా తమ దురాక్రమణ చర్యలు కొనసాగిస్తున్న హనోయ్ "అమెరికాను యుద్ధభూమిలో ఓడించలే"మని గుర్తించుకోవాలని హెచ్చరించారు. చర్చల విజయానికి సహకరించవలసినదిగా ఉత్తరవియత్నామ్‌కువిజ్ఞప్తి చేసారు.

మైసూరు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా వీరేంద్రపాటిల్ ఎన్నిక

బెంగుళూరు, మే 23 (పి.టి.ఐ)

మైసూరు లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ నాయకుడుగా శ్రీ నిజలింగప్ప స్థానే పబ్లిక్ వర్క్స్ శ్రీ వీరేంద్రపాటిల్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

నూతన నాయకులు ఎన్నికకై లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ సమావేశం నేడు ఉదయం ఇక్కడ జరిగింది.

శ్రీ పాటిల్ పేరును శ్రీ బి.డి. జెట్టీ ప్రతిపాదించగా, శాసనమండలి మాజీ అధ్యక్షుడు శ్రీ జి.వి. హళ్ళికేరి బలపరిచారు.

అంతకుముందు సభ్యుల అభిమానాన్ని తెలుసుకోవడానికై పార్టీ కార్యదర్శి శ్రీ యస్. వి. శర్మ లోపాయికారీగా వోటింగ్ నిర్వహించారు.

29న కొత్త మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

బెంగుళూరు, మే 23 పి.టి.ఐ

29వ తేదీన శ్రీ వీరేంద్రపాటిల్ నాయకత్వాన మైసూరునూతనమంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేస్తుంది.

పార్టీనూతన నాయకుడుగా ఎన్నికైన శ్రీ పాటిల్‌ను ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేటిమధ్యాహ్నం గవర్నర్ శ్రీ పాతక్‌కు పరిచయం చేసారు.

శనివారం బయలుదేరి ఢిల్లీ వెళ్ళి మంత్రి వర్గనిర్మాణంపై అధిష్ఠాన వర్గంతో చర్చలు జరుపుతానని తిరిగి 27 లేక 28 తేదీన బెంగుళూరు తిరిగి రాగలనని శ్రీ పాటిల్ చెప్పారు.

శ్రీ నిజలింగప్ప తమ మంత్రి వర్గం రాజీనామాను 28వ తేదీ రాత్రి సమర్పిస్తారు. మంత్రివర్గం సంఖ్యను గూర్చి ఇంకా యోచించలేదని శ్రీ పాటిల్ అన్నారు.

శ్రీ నిజలింగప్ప మంత్రివర్గం సభ్యులలో అధిక సంఖ్యాకులు శ్రీ పాటిల్ మంత్రివర్గంలో కూడా కొనసాగగలరని అభిజ్ఞవర్గాలు వారంటున్నారు. రాష్ట్రంలో ప్రాతినిధ్యంలేని ప్రాంతాల వర్గాలవారికి మహిళలకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వడాన్ని గూర్చి కూడా శ్రీ పాటిల్ యోచించగలరని తెలుస్తున్నది.

అనధికార వోటింగ్ జరిగినప్పటికి పార్టీలో ఐకమత్యానికి భంగం లేదని శ్రీ పాటిల్ అన్నారు.

సంగ్రహ జీవిత చరిత్ర

శ్రీ వీరేంద్ర పాటిల్ పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లాలోని చిచోలిగ్రామంలో 1921లో జన్మించారు, ఆయన గుల్బర్గా నూతన విద్యాలయంలో చదివి. ఆయన ఉస్మానియా యూనివర్శిటీలో ఉన్నత విద్య నభ్యసించి 1944 లో బి.ఎ డిగ్రీ 1946లో ఎల్.ఎల్. బి డిగ్రీపొందారు.

శ్రీ పాటిల్ 1947లో రజాకార్ వ్యతిరేకోద్యమంలో పాల్గొని పోలీసుచర్య తర్వాత వకీలుగా ప్రాక్టీసు ప్రారంభించారు. 1952లో ఆయన ఆలంద్ నియోజకవర్గంనుండి హైదరాబాద్ అసెంబ్లీకి పోటీచేసి గెలిచారు, త్వరలోనే ఆయన ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిఅయినారు. కొంతకాలంజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉన్నారు.

హైదరాబాద్ అసెంబ్లీ సభ్యుడుగా ఆయన కౌల్దారీ, వ్యవసాయ భూముల శాసనం శాలూకు సెలెక్టు కమిటీలో సభ్యుడుగా పెక్కు సెలెక్టుకమిటీలలో సభ్యులుగా పనిచేశారు.

1961లో ఆయన మైసూర్ రాష్ట్ర మంత్రివర్గ లో సభ్యుడైనారు. అనాటి నుండి ఆయన రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. కన్నడంలో ఆయన అనర్గళంగ ఉపన్యసించగలరు.

గడచిన ఆరెళ్లుగాపబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రిగా ఉన్న శ్రీ పాటిల్ ఇరిగేషన్, విద్యుద్శక్తిరంగాలలో రాష్ట్రం సాధించిన ప్రగతిని గురించిన యావత్ సమాచారాన్ని నిద్రలోనుండి మేల్కొలిపి అడిగినప్పటికీ చెప్పగలిగినంతగా వంటబట్టించుకున్నారు.

రెండు మూడేళ్ళ లోగా కలకత్తాలో ట్రంక్ డయలింగ్ పద్ధతి

కేంద్రమంత్రి గుజ్రాల్ ప్రకటన

కలకత్తా, మే 23 (పిటిఐ)

ట్రంక్ టెలిఫోన్లకు డయలింగ్ పద్ధతిని కలకత్తాలో 1970-71 సంవత్సరంలో ప్రవేశపెడతారని కేంద్ర కమ్యూనికేషన్ల స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు సమావేశంలో చెప్పారు.

1969 సంవత్సరాంతానికి కలకత్తా నిజా దేశంలో 17 నగరాలమధ్య ట్రంక్ టెలిఫోన్ డయలింగ్ పద్ధతి ఏర్పడగలదని ఆయన తెలిపారు.

జూన్ 16న ఫ్రాన్స్‌లో రిఫరెండం

పారిస్, మే 23 (ఎ. ఎఫ్. పి)

దేశంలో ప్రస్తుత క్లిష్ట పరిస్థితిని అంతమొందించడానికిగాను రూపొందిస్తున్న ఒక బృహత్తరపథకంపై జూన్ 16 వ తేదీన రిఫరెండం జరగనున్నట్టు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

మిజో ప్రయాణీకుని నుండి 7 బాంబులు స్వాధీనం

షిల్లాంగ్, మే 23 (పిటిఐ)

అస్సామ్ ఎగువ ప్రాంతంలో గల మరియాని రైల్వే జంక్షన్‌వద్ద ఒక మిజో ప్రయాణీకునిసు డి రైల్వేరక్షణ దళం పోలీసులు "సాధారణగా" ఉపయోగించుకోవాలని అన్నారు. అదికనేస్తే తప్ప రాష్ట్రం వనరులను పెంచుకునే అవకాశాలు పరిమితంగా ఉంటాయని అన్నారు.

కేంద్ర ప్రణాళికకైనా రాష్ట్ర ప్రణాళికకైనా ప్రధానమైన సమస్య వనరుల సమీకరణ రాష్ట్రం తన వనరులను అభివృద్ధి పరచుకోడానికి శాయశక్తులా కృషి చేస్తుంది కాని కొత్త పన్నులు విధించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అవకాశాలు చాలా పరిమితమైనవి. సర్దుబాట్లకు అవకాశం ఉన్న పన్నులన్నీ కేంద్ర పరిధిలో ఉన్నాయి అని ఆయన అన్నారు

ఈ పరిస్థితిలో రాష్ట్ర ప్రణాళికా విధానాన్ని గురించి చర్చించినట్టయితే వ్యవసాయ రంగానికి సంబంధించినంత వరకు జాతీయ స్థాయిలో నిర్ణయించిన శాతం అభివృద్ధి రేటును సాధిస్తూనే రాష్ట్రం పారిశ్రామికంగా ఇంకా ఎక్కువ రేటున అభివృద్ధి సాధించాలి. కాని పారిశ్రామిక రంగంలో అభివృద్ధిని హెచ్చించడానికి రాష్ట్రం చేయగల కృషి స్వల్పం, కనుక కేంద్ర పెట్టుబడుల విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తోడ్పాటులన్నారు.

తొలుత రాష్ట్ర వాటుగవప్రణాళికా ముసాయిదా రూపొందించినప్పుడు రాష్ట్రంలో అందుబాటులోఉన్న వనరులకు కేంద్రం వాగ్దానంచేసినసహాయాన్ని ప్రణాళికాశాఖలో కొత్త పన్నుల ద్వారా సేకరించగలమని ఆశించిన మొత్తాన్ని దృష్టిలో ఉంచుకొని 522 కోట్ల ప్రణాళికాపెట్టుబడిని నిర్ణయించు

అస్సామ్ నాగాలాండ్ సరిహద్దు సంఘటనల పట్ల ఆంగామిఆందోళన

కొహిమా, మే 23 (పిటిఐ)

అస్సామ్-నాగాలాండ్ సరిహద్దులో తరచు సంఘర్షణలు జరగడంవల్ల ఉభయ రాష్ట్రాలమధ్య సంబంధాలు దెబ్బతినగలవని నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ టి. ఎన్. అంగామి హెచ్చరించారు,

గతశనివారం ఢిల్లీవెళ్ళినప్పుడు ముఖ్యమంత్రి శ్రీఅంగామి సరిహద్దు సంఘర్షణలవల్ల ఆందోళన వ్యక్తం చేసారని, రెండు రాష్ట్రాలమధ్య సరిహద్దువివాద పరిష్కారానికి ఒక కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారని అధికార ప్రతినిధి చెప్పారు.

కేంద్రానికి వ్యతిరేకంగా కేరళలో ఉద్యమం

ప్రజాస్వామిక శక్తులకు అతివాద కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

కలకత్తా, మే 23 (పి టి ఐ)

"కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడడానికి ఐక్య ప్రజా ఉద్యమంనిర్మించడానికై ప్రజాస్వామిక శక్తులను ఎల్లలను కూడగట్టుకోవడానికి "ప్రజాఉద్యమం" ప్రారంభం చేయాలని కేరళలోని పార్టీశాఖలన్నిటికీ అతివాద కమ్యూనిస్టు పార్టీ పోలిట్ బ్యూరో ఆదేశించింది

పోలిట్ బ్యూరో సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది. "పోగా మిగిలిన ఒకే ఒక కేరళ అతివాద ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కేంద్రం చేస్తున్న కుట్రకు వ్యతిరేకంగా కేరళ ప్రజలు పోరాడించున్న పోరాటానికి యావద్దేశంలోని ప్రజాస్వామిక శక్తులు సహాయం చేయాలి" అని ఈ సమావేశం ఆమోదించిన తీర్మానం విజ్ఞప్తిచేసినది.

ఈ ప్రజాఉద్యమం ఎప్పుడు ఏ పద్ధతిలో ప్రారంభించేది ఇతర ప్రజాస్వామిక పార్టీలతో సమాలోచనలు జరిపిన తరువాత ప్రకటిస్తామని ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య చెప్పారు.

యు.పి.లో 700 మంది ఎస్. ఎస్. పి. కార్యకర్తల అరెస్టు

లక్నో మే 23 (యు. ఎస్. ఐ.)

చిన్నకమతాలపై భూమిశిస్తు రద్దు భూసంపదలకు భూముల పంపిణీ తదితర సంయుక్త సోషలిస్టు పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంపట్ల దృష్టిలో 700మంది పార్టీ కార్యకర్తల అరెస్టయినారు.

బీహార్ అసెంబ్లీలో గలభా

పాట్నా మే 23 (యుఎన్ఐ)

బీహార్ విధాన్‌సభలో గందరగోళం చెలరేగిన కారణంగా సభను సభాధ్యక్షుడు పదిహేనునిమిషాలసేపువాయిదా వేయవలసి వచ్చినది.

మైనారిటీలకు [illegible] సమస్యపై సభాధ్యక్షుడు అసెంబ్లీ దిక్కరించి ఒక నిర్ణయం [illegible] టానికి ప్రయత్నించడంలో అల్లరి ప్రారంభమైంది.

నదీజలాల సమస్యపై భారత పాకిస్తాన్‌ల చర్చలు సమాప్తం

న్యూఢిల్లీ, మే 23 (పి టి. ఐ)

తూర్పు ప్రాంతంలోని నదీజలాల వినియోగానికి సంబంధించిన ప్రధాన సమస్యల గురించి భారత పాకిస్తాన్‌ల మధ్య చర్చలు ముగిశాయని, ఉభయదేశాల ప్రతినిధి వర్గాలు ఇప్పుడు తమ చర్చల సారాంశం రూపొందిస్తున్నాయని తెలుస్తున్నది.

చర్చలు రేపు కూడా కొనసాగుతాయి పాకిస్తాన్ బృందం కోరికపై నేడు ఈ ప్రతినిధి వర్గాలు పగలు మాత్రమే సమావేశమైనాయి సమావేశం మూడు గంటలకు పైగా జరిగింది

[illegible]

ఆంధ్ర ముఖ్యమంత్రి, కానున్న మైసూరు ముఖ్యమంత్రి

సికిందరాబాద్‌లోని ఆరుకోర్టులుమారబోవని మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 23

సికిందరాబాదులో ఇప్పుడు పనిచేస్తున్న ఆరు కోర్టులను మార్చడం జరగదని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ కె.వి నారాయణరెడ్డి నేడిక్కడ మరొకసారి ప్రకటించారు.

హైదరాబాదుకార్పొరేషన్ లో ఇప్పుడున్న సివిల్. క్రిమినల్ కోర్టులు 18 లోనూ తొమ్మిదిసివిల్ కోర్టులను మాత్రమే నిర్మించిన భవనంలోనికి ఇదివరకే మార్చామని ఈ భవన నిర్మాణానికి 17 లక్షల రూపాయలు ఖర్చయినాయని అతిత్వరలోనే ఈ భవన లోనికి మూడు క్రిమినల్ కోర్టులను మార్చడం జరుగుతుందని ఆయన చెప్పారు ప్రస్తుతం శిథిలమైన ప్రాత భవనంలోనున్న మిగిలిన నాలుగు క్రిమినల్ కోర్టులను ఈ క్రొత్తభవనం రెండవదశ నిర్మాణం పూర్తి అయ్యేవరకూ విశాలమైన ఇతర భవనంలోనికి మారుస్తామని ఆయన చెప్పారు.

కడప జిల్లా కోర్టు నూతనభవనం మొదటిదశ నిర్మాణం పూర్తిఅయినదని దానిని జూలై 1వ తేదీన స్వాధీనం చేస్తారని కూడా మంత్రి చెప్పారు.

జపాన్‌లో తిరిగి భూప్రకంపనాలు

టోక్యో మే 23 (ఎ పి)

గురువారం నాటి తీవ్ర భూకంపం తర్వాత తిరిగి నిన్నరాత్రి జపాన్ ఉత్తరభాగంలో రెండుసార్లు భూమికంపించింది.

వర్ధమాన దేశాలకు సహాయంగా భారత, ఆస్ట్రేలియాల సహకారం

మెల్‌బోర్న్ సన్మాన సభలో ప్రధాని ఇందిరాగాంధీ అభిభాషణ

మెల్‌బోర్న్, మే 23 (పి టి ఐ, రాయిటర్)

వర్ధమాన దేశాలకు సహాయ పడడానికిగాను ఆస్ట్రేలియా, భారత దేశాల మధ్య ఇతోధిక సహకారం అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేటి రాత్రి ఇక్కడ చెప్పారు.

మెల్‌బోర్న్ టౌన్‌హాల్‌లో అరికారికంగా ఏర్పాటుచేసిన సన్మాన సభలో శ్రీమతి ఇందిరా గాంధీ ప్రసంగిస్తూ, యావత్తు మానవజాతి అభ్యున్నతికి కృషి చేయడంలో ఆస్ట్రేలియా భారత దేశాలు జాగస్వాములుగా ఉంటాయని తాను ఆశిస్తున్నానని చెప్పారు.

మానవజాతి బాధల నివారణకు సాంకేతిక రంగం తోడ్పడవచ్చునని ఆమె అన్నారు. సాంకేతిక, వైజ్ఞానిక రంగాలు అసలు పరమార్థమైనట్టి, మానవజాతి అభ్యున్నతికి అని సాధనం కాదన్నట్టు మనం అప్పుడప్పుడు ప్రవర్తిస్తుంటామని, వైజ్ఞానిక, రంగాన్ని శాత్రిక దృష్టితో సమ్యోయ పరచినపుడు వైజ్ఞానిక, సాంకేతిక రంగాల ద్వారా విశేష ప్రయోజనం పొందగలమని శ్రీమతి ఇందిరాగాంధీవివరించారు.

అఖండ స్వాగతం

శ్రీమతి ఇందిరాగాంధీ అంతకు ముందు కాన్‌బెర్రాను డి విమానంలో మెల్‌బోర్న్ వచ్చినపుడు ఆమెకు మన స్వాగతం చెప్పారు.

విక్టోరియా రాష్ట్రంలో ఆమె రెండు రోజులు పర్యటించనున్నారు

విక్టోరియా రాష్ట్ర ప్రధాని సర్ హెన్రీబోల్ట్, గవర్నరు, ఇతర ఉన్నతాధికారులు శ్రీమతి ఇందిరాగాంధీకి విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు,

వందలాది ఆస్ట్రేలియన్లు, నగరంలోని భారతీయులు విమానాశ్రయానికి వచ్చారు.

భారతీయబాలలు ముగ్గురు శ్రీమతి ఇందిరాగాంధీకి పుష్పగుచ్ఛాలు బహూకరించారు.

విమానాశ్రయంనుండి ప్రధాని బస చేసే హోటల్‌కు ఆమె కారులో వెళుతున్నపుడు ఎనిమిదివైళ్ళదారి పొడవునా వేలాది కాలక్రోడుకు ఇరువైపులా నిలుచుని హర్షధ్వానాలు చేసారు. భారత, ఆస్ట్రేలియా జాతీయ పతాకాలను చేబూనిన బాలలు ఇందిరాగాంధీకి "స్వాగతం" అని నినాదాలు చేసారు,

విమానాశ్రయానికి సమీపంలో ఆస్ట్రేలియను కొందరు "జ హిందీ. శ్రీమతి గాంధీకి స్వాగతం" అని వ్రాసి ఉన్న బ్యానర్లు పట్టుకొని నిలబడి ఉన్నారు. భారత-ఆస్ట్రేలియా మైత్రి చిరకాలం వర్ధిల్లుగాక అని వ్రాసిన అట్టలనుకూడా విమానాశ్రయంలో ప్రదర్శించారు

శ్రీమతి ఇందిరాగాంధీ అక్కడకు చేరిన వెంటనే భారత హైకమిషనర్ శ్రీ ఎ. ఎం. థామస్‌తో కలసి వర్తకత్వ భవనానికి వెళ్ళి విక్టోరియా రాష్ట్ర గవర్నర్ సర్ ఎడ్‌మండ్ హెర్రింగ్‌తో కలసుకొన్నారు.

పంచాంగం

శుక్రవారం మే, 24

శ్రీప్రజోత్పత్తి బాంధవమాన శ్రీలకవాసువత్సర వైశాఖ కృష్ణ త్రయోదశి దివారాత్రములు పూర్తి. అశ్విని రాత్రి గం. 1-28 నిం॥ వరకు తర్వాత భరణి నక్షత్ర రాత్రి గం 8-55 నిం॥ ముండి గం 10-44 నిం॥ వరకు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వేచ్ఛ లేదనకూ గృహనవతియందు మార్పులకూ, బంధుమిత్రులకు-ఉపనయాపేతకూ కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ శుభము.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత నాట్య, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్వేచ్ఛ లేదనకూ బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:- పెండి బంగారములు యథావిధముగా మండుకు మూలెలు, మాపాగింలు, ప్రత్తి, జనపనార స్టాకులు. పేర్లు ధర హెచ్చుకు.

ఆంధ్రభూమి

శుక్రవారం, 24 మే 68

బిలముఖపంక్తి నీ ధరణిభృత్పతి-వారిధి నిర్భరక్రమిన్
దలమగ మున్ను, దావిసినుధారవధారగుణంబునం బుమీ
పతివిహారదూరనిర్గపాయనుభస్థితిఁ గాంచె నాగఁ గో
మలవిపలచ్ఛిరోదుపతి మాలవిసీలిచరేళ యొప్పెడిన్

—అల్లసాని పెద్దన (మనుచరిత్రము)

డిగాల్‌కు విషమ పరీక్ష

చిన్న మేఘ శకలం "ఇంతింతై, వటుడింతై." అన్నట్లు, ఫ్రాన్సు రాజధాని పారిస్ నగరం ఝంఝామారుతం వంటి సంక్షోభంలో కరుకుక్కున్నది. వియత్నామ్ యుద్ధ విరమణ సంప్రదింపులకు సముచిత నగరమని అమెరికా, ఉత్తర వియత్నామ్ పాలకవర్గం, బహుళశ్రమకు, రాజకీయమైన కారణాల ఎత్తుగడలనుండి ఉద్భవించిన "నేతి నేతి" చతురంగపుటాటకు లోనైన తర్వాత. ఎట్టకేలకు పారిస్ నగరాన్ని ఆమోదించిన ఉత్తరక్షణం అక్కడ యిటీవల కనీవినీ ఎరగని సంక్షోభం చెలరేగింది

సంప్రదింపులకు అనుకూలమైననగరం పారిస్ విహా తక్కిన వాటిని ఉత్తరవియత్నామ్ పాలకవర్గం తక్కిన అంతర్జాతీయ నగరాలన్నింటిని తిరస్కరించడం అంతర్జాతీయ అత్యాగ్రదేశమైన అమెరికా అధ్యక్షునికి ఒకవిధంగా భంగపాటు ఫ్రాన్స్ ప్రెసిడెంట్ డిగాల్ యిటీవల అమెరికా ప్రభుత్వాన్ని వివిధరీతులలో అగౌరవపర్చడం అందరకూ తెలుసును. యూరప్ ఖండంలో అమెరికా ప్రాబల్యాన్ని తగ్గించడానికిగాని, తొలగించడానికిగాని, లభించిన అవకాశాలనన్నిటినీ ప్రెసిడెంట్ డిగాల్ చాతుర్యంతో వినియోగించుకుని, యూరప్ దేశాల నాయకత్వం వహించే అర్హత ఫ్రాన్సుకుతప్ప మరొక దేశానికి లేదని నిరూపించడానికి ఎన్నెన్నో సంఘటనలు సృష్టించారు.

పరమాణుశక్తాబ్దపు అగ్రేసర అంతర్జాతీయ నాయకులలో ప్రెసిడెంట్ డిగాల్ ఒకరని పేర్కొనడం పేలవమైన వివరణ. నేటి శతాబ్దపు చరిత్రను కొత్తమలుపు తిప్పిన ప్రజ్ఞాధురీణుడాయన.

రెండవ ప్రపంచయుద్ధ సమయంలో ఫ్రాన్స్ నిర్జీవంగా, దయనీయంగా హిట్లర్ రాక్షసకృత్యాలకు లొంగిపోయి, వ్యక్తిత్వాన్నిసైతం విస్మరించిన అంధతమస్సు సమయంలో తన దేశానికి ఒంటరిగా ఆశాజ్యోతి వెలిగించి మేరుపర్వతం వలె అచంచలంగా నిలబడడమేకాక, అగ్రరాజ్యాధినేతలకు సైతం "కొరకరాని కొయ్యగా" నిలబడి ఫ్రాన్సు వ్యక్తిత్వాన్ని సంరక్షించిన మహత్తర నాయకుడు ప్రెసిడెంట్ డిగాల్.

తదుపరి కొంతకాలం కేవలం ప్రేక్షకుడిగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడినా, డిగాల్ కించిత్తు చలించలేదు. అంతర్గత దౌర్బల్యాలవల్ల ఫ్రాన్సు క్రమక్రమంగా నిర్వీర్యమై, శిథిలమయే ప్రమాదం ఏర్పడేసరికి, ఫ్రెంచి ప్రజలు హతాశులై, తమను రక్షించగల్గే నాయకుడు డిగాల్ తప్ప మరొకరు లేరని ఆయనను ఆహ్వానించారు సర్వాధికారాలనూ సంతోషంగా దత్తం చేశారు.

పదేళ్లక్రితం అధికారం స్వీకరించిన డిగాల్ అద్భుతమైన రాజనీతిజ్ఞతతో, ఆరిక వైదుష్యంతో, కొద్ది సంవత్సరాలలోనే ఫ్రాన్సును అరాజకం, బలహీనతలనుండి తప్పించి, శక్తి, పుష్టి, ఆత్మవిశ్వాసం, అన్నింటినీ తిరిగి స్థాపించగల్గారు అగ్రరాజ్యాలలో తన దేశానికి సముచిత స్థానాన్ని సాధించారు. అమెరికా, బ్రిటన్ దేశాలను ధిక్కరించగల్గే ఉన్నతస్థితికి తీసుకు వెళ్లారు.

ఎప్పటికీ, ఎంతటి భాస్వంతమైన దీపానికైనా క్రీనీడ వలయం ఉంటుంది. అదేవిధంగా, ఆయన సర్వాధికార విధానాల నుండి కొన్ని వికారసమస్యలుద్భవించాయి. ఆర్థికపుష్టి దిగజారడం ప్రారంభించింది. నిరుద్యోగుల సంఖ్య యిటీవల పెరుగుతూ వస్తున్నది. అతృప్తి అన్నిరంగాలకూ వ్యాపించింది. కాలంచెలిన జీర్ణ విద్యావిధానం విద్యార్థుల సహనాన్ని క్రూరంగా పరీక్షించింది. "సార్ బార్న్" విద్యార్థులు తిరగబడేసరికి "తాడితులు, పీడితులు" ఏకమై పారిస్ నగర జీవనం తృటికాలంలో స్తంభించింది.

ఎంతటి మేటి నగరికుడైనా, వార్ధక్యంలో యింత బృహత్తర సమస్యను ఎదుర్కొని సాధించడం కష్టం. డిగాల్‌కు యిది కొసమెరుపు పరీక్ష.

మార్క్సు జానికి కాలదోషం పట్టిందా?

"ఇంత వరకు ఉన్న సామాజిక వ్యవస్థల చరిత్ర అంతా కూడా వర్గ పోరాటాల చరిత్ర" అని కారల్ మార్క్సు, ఫ్రెడరిక్ ఎంగెల్సులు రాశారు. స్వతంత్రజీవి, జానిసు, ప్రభువంశీయులు, సామాన్యులు, ప్యూడల్ ప్రభువు, అర్థజానిసు - భళ్ళమాటలో చెప్పాలంటే పీడకులు, పీడితులు సర్వదా పరస్పర ప్రత్యర్థులై నిరంతర పోరాటం సాగిస్తూవచ్చారు. దాని పర్యవసానంగా సమాజం పురోభివృద్ధి కృతమవుతూ వచ్చింది. "మన యుగంలో మొత్తం సమాజంబూర్జువావర్గం, శ్రామిక శిబిరాలుగా, ఒకదానినొకటి ప్రత్యక్షంగా ఎదుర్కొంటూన్న రెండు మహావర్గాలుగా ఇంతమిలచు చీలిపోతూ ఉంద"ని వారు రాశారు.

ఈ వాక్యాలు కమ్యూనిస్టు ప్రణాళికలోనివి. ఆ ప్రణాళిక తొలిప్రచురణ జరిగినది 1848లో. ఆతరువాత ఇప్పటికి 120 సంవత్సరాలు గడిచాయి. ఏనిమాజం చరిత్రలోనయినా ఇది దీర్ఘకాలమే అయినకే, అంతటి ప్రతిభాశాలి మైన మాటలయినా, ఏబాధో కానిన బాటిని ఈబాధు కూడా అనుసరించవచ్చునా? నేడు మార్క్సుజానిని విమర్శించి చెప్పారు అడిగే ప్రశ్న ఇదే! 20 వ శతాబ్దంలో ఇదివరకు కనీవినీ ఎరుగని శాస్త్ర, సాంకేతిక విప్లవం జరిగిందనీ, కార్మికులతో సహా సకల ప్రజలకూ అది సర్వతోభాగ్యాలనూ సమకూర్చిందనీ విరచిస్తారు. వర పోరాటానికి పూనుకోవలసిన అగత్య కార్మికునికి ఇక లేదని వితండవాదన. నేటి మార్క్సువాదు సమాజానికీ, తన కాలంలో మార్క్సు విమర్శించిన 19 వ శతాబ్దపు పెట్టుబడిదారీ విధానానికీ పోలిక ఏమీలేదని విరచిస్తారు.

"కొత్త పెట్టుబడిదారీ విధానం"

అది పశ్చిమ రాజ్యాలలోని నేటి సిద్ధాంతవేత్తలలో కాలామంది వాదన. 20 వ శతాబ్దం ఉత్తరార్థంలో "కొత్త పెట్టుబడిదారీ విధానం" రూపొందిందన్నది వీరివాదన. అది "ప్రజా పెట్టుబడిదారీ విధానం"గా పరిణమించిందనీ, అందువలన దానికి పూర్వపు పెట్టుబడిదారీ విధానానికి వ్యత్యాసం ఉందనీ వీరంటారు. ఉత్పత్తి సాధనాలపై వ్యక్తియాజమాన్యం క్షీణిస్తున్నప్పటికి, వాటివల్ల కలిగే మేలు సమాజానికంతటికీ లభిస్తున్నదంటారు.

నేటి పెట్టుబడిదారీ విధాన స్వరూపాన్ని, అందులోనూ ముఖ్యంగా అమెరికా పెట్టుబడిదారీ విధాన స్వరూపాన్ని మార్చివేసిన ఈ మార్పు ఎలా జరిగిందంటే అర్థిక విప్లవం ఫలితంగానే అని జవాబు చెబుతారు. "ప్రజా పెట్టుబడిదారీ విధాన" సిద్ధాంతకర్తలు. ఈ విప్లవం రెండవ ప్రపంచయుద్ధానంతరం జరిగిందట ఇది అమెరికాలో ప్రస్ఫుటంగా ప్రదర్శితమయిందట, అమెరికా పెట్టుబడిదారీ విధానం "శుద్ధి" పొందిందట. దురాశా పరులైన పెట్టుబడిదారులు అదృశ్యమైపోయారట "పెట్టుబడి ఉంది. పెట్టుబడిదారీ విధానమూ ఉంది. ఏదో ఒకవిధంగా పెట్టుబడిదారులు మాత్రం రంగం నుండి అదృశ్యమైపోయారు"ని, ఒక ప్రముఖ అమెరికా ఆర్థిక శాస్త్రవేత్త అడాల్ఫ్ బెర్లే వాదిస్తున్నారు.

అంటే, పెట్టుబడిదారులు లేని పెట్టుబడిదారీ విధానం వచ్చేసిందన్నమాట వ్యక్తిగత పెట్టుబడిదారులుపోయి, వారి స్థానంలో కార్పొరేషన్లు వర్ధిల్లాయని, పాశ్చాత్య రాజ్యాలలోని పెట్టుబడిదారీ విధాన నిర్వాహకులు వాదిస్తున్నారు. ఈ కార్పొరేషను ఇప్పుడు పెట్టుబడిదారులయిపోతు కాన టున్నారు. వాటిలోని పెట్టుబడి "మిస్టీరియస్" మయిందట, అది వాటాలన్నిటియొక్కయజమానులదేగాని పెట్టుబడిదారులది కాదట ప్రజలే. అంటే లక్షలాది సామాన్య ప్రజలే పెట్టుబడిదారులయిపోయారన్నమాట.

గతంలో పెద్దపెద్ద కార్పొరేషను నిజానికి పేరుపేరు ధనిక కుటుంబాలకు-మోర్గన్సు, రాక్ఫెల్లర్లు, డ్యూపాంటలకు చెందినవిగా ఉండేవని "శతాబ్దపు పెట్టుబడిదారీ విప్లవం" గ్రంథకర్త అడాల్ఫ్ బెర్లే రాశారు. కాని అది పరాటి సంగతోనట, ఈ వారు అమెరికాలో "అస్తి వికేంద్రీకరణ" జరిగిందట వాటాలు ఈ కుటుంబాలకు కాకుండా, 12.5 మిలియన్ల మంది సామాన్య అమెరికా పౌరులకు చెందినవిగా ఉన్నాయట, లాభాలలో ఎక్కువభాగం కూడా విరిగేటట అంతేకుండా. కార్పొరేషన్ల లాభాలలో గణనీయమైన భాగాన్ని, 60 మిలియన్లమంది జీవిత బీమా పాలసీదారులకు సంబంధించి అవుతున్నదటకూడా కార్పొరేషన్లపై ఆధిపత్యం లభించాలని ఈ వాటాదార్లకేట అందువల్ల వే "పెట్టుబ' ప్రజాతంత్రీకరణ"అనీ"ప్రజా పెట్టుబడిదారీ విధానం" రూపొందడం అనీ అభిప్రాయపడ్డారు.

వాస్తవాలు

ఇదే. నేటి పెట్టుబడిదారీ కార్పొరేషన్ గురించి పాశ్చాత్య ఆర్థిక శాస్త్రవేత్తలు చిత్రిస్తూన్న చిత్రం, ఉదాహరణకి, అమెరికా గుత్త పెట్టుబడిదారీ సంస్థలన్నిటిలోకి పెద్దదయిన వాటిలో ఒకటయిన అమెరికన్ టెలిగ్రాఫ్, టెలిఫోన్ కార్పొరేషన్‌ని మనకు ని చూద్దాము. ఈ కంపెనీలో 700,000 మంది వాటాదార్లు ఉన్నారని దీని అధికారుల ప్రకటన. అది నిజమే. అయితే అంతమాత్రంచేత ఈ కార్పొరేషన్ గుత్త పెట్టుబడిదారులు పాత్రుకాకుండాపోలేదు. ఎందువల్లనంటే, ఈ 700,000 మంది వాటాదార్లలోనూ ఎక్కువ భాగం చేతుల్లో అల్పశతంగా చెప్పాలంటే వారిలో 75 శాతం చేతుల్లో మొత్తం వాటాల్లో 25 శాతం మాత్రమే ఉన్నాయి. వాటాలలో అత్యధికభాగం, బహు కొద్ది మంది అయిన అసలు యజమానుల చేతుల్లోనే పదిలంగా ఉన్నాయి

అమెరికన్ కార్పొరేషన్ల అన్నింటిలోని పరిస్థితి ఇంచుమించు ఇంతే. వాటాదార్ల లో 84 శాతానికి వాటాల్లో 5 15 శాతమో మాత్రమే ఉంటాయి. మిగిలిన 5 శాతం వాటాదార్ల చేతుల్లో అత్యధిక భాగం వాటాలు పోగుపడి వుంటాయి. కార్పొరేషన్ల అసలు యజమానులు ఈ అరు శాతమందే.

అంటే కాదు అమెరికన్లలో, కొద్ది పాటి వాటాలైనా ఉన్న వాటాదారుల సంఖ్య ఏమంత పెద్దదికాదు. అమెరికా జనాభాలో వీరు, మహా అయితే ఏడు శాతంకన్నా ఎక్కువఉండరు. 93 శాతం మందికి, అంటే అమెరికా పౌరులలో అత్యధిక సంఖ్యాకులకు ఏలాటి వాటాలూలేవు. అటువంటప్పుడు "ప్రజలు" కార్పొరేషన్ల యజమానులు అయారంటూ ఎలా అనగలం? చిన చిన్న వాటాదార్లు ఉండడం "పెట్టుబడి ప్రజాతంత్రీకరణ"కు ఎంత మాత్రమూ నిదర్శనంకాదనీ, "వాస్తవానికి ఆర్థిక గుత్తాధికారవర్గాల శక్తిని పెంపొందించుకొనే పద్ధతిలో అది ఒక ట"ని తెలిసే స్పష్టంచేశారు చిన్న చిన్న వాటాలను ఇవ్వడంద్వారా, కార్పొరేషన్ల అసలు యజమానులు, వన్నకారు ఆస్తిపరులు మిగుల్చుకున్న ధనాన్ని చేజిక్కించుకొంటున్నారు. తాము మరింత లభ్యత్వవంతులుకేందుకు దానిని మరొక సాధనంగా చేసుకొంటున్నారు.

బూటకపు 'మేనేజిమెంటువిప్లవం'

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో "మేనేజిమెంటు విప్లవం" ఒకటి జరిగినట్లు చెప్పుకోవడం, "ప్రజా పెట్టుబడిదారీ విధాన" సిద్ధాంతంలోని రెండవభాగం, పాక్షిక అభివృద్ధి కారణంగానూ ఫ్యాక్టరీల పరిమాణం పెరగడంవల్లనూ వాటి యజమానులిచ్చిన వాటి వ్యవహారాలనిర్వహణలో తమ్మంతకి తమ చేతివేళ్లనిచ్చి వేయడంలేదనీ, వాటిపారధ్యక్ష బాధ్యతలన్నిటినీ ప్రత్యేకంగా నియమించిన మేనేజర్లకు అప్పగించేశారని పశ్చిమరాజ్యాల ఆర్థిక శాస్త్రవేత్తలు అంటున్నారు. "మేనేజిమెంటు వృత్తిగాగల వారు ధనికుల అధికారాన్ని తీసేసుకున్నా"రని, ప్రముఖ అమెరికా ఆర్థిక శాస్త్రవేత్తల్లో ఒకరైన జాన్‌గాల్‌బ్రైత్ అంటున్నారు.

నిజానికి, ఈ పరిణామక్రమం బహుజూర్జువా వర్గయొక్క పరిణామ పతిని స్వభావం పెరుగుదలను తెలియజేస్తున్నదేగాని, పెట్టుబడిదారీ పరిణామల "మేనేజిమెంటు ప్రజా తంత్రీకరణ"ను కాదు, చివరకు పరిణామల మేనేజిమెంటులోనైనా పాల్గొనకుండానే, వీరు ఉత్పత్తి పరిధాలపై యాజమాన్యాన్ని, తద్వారా యావత్తు ఉత్పత్తి క్రమంమీదా, "మేనేజిమెంటు మీదా పూర్తి అధికారాన్ని తమ చేతుల్లో ఉంచుకు టున్నారు.

ఇక, కొత్త "స్వతంత్ర" మేనేజర్లని అంటున్నవారి విషయం, ఇది పట్టి మిధ్య తప్ప మరేమీకాదు. నిజానికి మేనేజిమెంటు యంత్రాంగంలోని పైభాగం, ఆర్థిక గుత్తాధికార వర్గంతో విలీనమై పోయింది. ఈ పరిణామానికి చరిత్రలో పోలికలు ఉన్నాయి, పూర్వం ధనిక వర్తక వర్గాన్ని భూస్వాములు తమలో కలిపేసుకుని, ఒక కొత్త వర్గాన్ని రూపొందించారు.

మేనేజిమెంటు యంత్రాంగం పెరుగుదల. సమాజంలో నిరుపయోగమైన అజాగళ స్తనంలాగా తయారైన బూర్జువావర్గం ప్రమేయం లేకుండా ఉత్పత్తి, పంపిణీల నిర్వహణకుగల అవకాశాన్ని తెలియజేస్తున్నదేగాని, "పెట్టుబడిదారీ విధాన పరివర్తన"ను తెలియజేయడం లేదు.

ఆదాయంలో పెరుగుదల లేదు

అమెరికాలో"ఆదాయాల్లోవిప్లవం" జరుగుతున్నదనీ, దానిఫలితంగా శ్రామిక వర్గాల ఆదాయాలు పెరిగిపోతున్నాయనే వాదన "ప్రజా పెట్టుబడిదారీ విధాన" సిద్ధాంతంలోని మూడవభాగం. వెంటనే ఒక ప్రశ్న మనకు తడుతుంది. "ప్రజలకు సరిసమాన పంపిణీ సూత్రాలు" ఇప్పటికప్పుడే అమలులోకి వచ్చేసినట్లయితే అధ్యక్షులు జాన్సన్ బహిరంగంగా "దారిద్ర్యంమీదయుద్ధం" ప్రకటించవలసిన అవసరమేమి వచ్చింది? అమెరికాలో 34 మిలియన్లకు పైగా బీదప్రజలు ఉన్నారని అధికారులు ప్రకటించే లెక్కలే స్పష్టం చేస్తున్నాయి.

"అమెరికాలో పరిలయిన తిండిలేక చనిపోయేవారికన్నా, తిండి ఎక్కువై చనిపోతూన్న వారే ఎక్కువ" అని, ప్రొఫెసర్ జాన్‌గాల్‌బ్రైత్, "సంపన్న సమాజం" అనే తనగ్రంథంలో రాశారు. ఆయన మనసులో ఉన్న దెవరు? 34 మిలియన్ల మంది బీద ప్రజలా? లేక; ప్రతి సంవత్సరము తగిన తిండిలేక చనిపోతూన్న 2000 మంది అమెరికన్ పౌరులా? లేదా, మురికివేటల నివాసులా (ఇలాంటి ఇళ్లు 1.6 మిలియనున్న)? లేక, నిర్గోలా (పేరిలో లేమితో బాధపడుతూన్న వారు 11 మిలియన్లమంది)? "కొత్త బీదవారు ఈ సంపన్న దేశానికి విరుద్ధమైనవారు" అని యమ్. హారింగ్టన్, ఇటీవలనే వెలువడిన "అమెరికాలో దారిద్ర్యము" అన్న తన గ్రంథంలో రాశారు.

మార్క్సు చెప్పినది నేటికి సరియైనది

ఇది నేటి అమెరికా చిత్రం పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒకవైపు సంపద పెరగడమూ, దానితోపాటుగా మరొకవైపు దారిద్ర్యం పెరగడమూ అనివార్యమన్న మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ఇది ధృవీకరిస్తూంది. 19 వ శతాబ్దంతో పోల్చిచూస్తే నేటి పెట్టుబడిదారీ వ్యవస్థ రూపాలూమారింది, సందేహం లేదు. కాని, దాని మునుపటి సామాజిక- ఆర్థిక స్వభావం మారలేదు.

గడచిన 120 సంవత్సరాలలోనూ ప్రపంచంలో గొప్ప గొప్ప మార్పులు వచ్చినప్పటికీ, నేటికీవర్గ పోరాటమే పెట్టుబడిదారీ సమాజ పరిణామ లోదక శక్తిగా వుంది. ఈ పోరాట తీవ్రత రోజుకూ పెరుగుతూంది "శ్రామిక కల్లోలాల సంవత్సర"మని, అమెరికా పత్రికలు గత సంవత్సరానికి పేరు పెట్టాయి. పెట్టుబడిదారీ వ్యవస్థను నేటికీ పట్టిపీడుస్తూన్న దుర్గతమవ్వడంగా ఒప్పుకోవడం అన్నమాటేకదా.

ఇదంతా గమనించిన తరువాతకూడా మార్క్సిజానికి కాలదోషం పట్టిందని ఎవరైనా అనగలరా? (ఎపిఎస్)

బ్రిటిష్ విధానాలపట్ల ఇండియా అసంతృప్తి

కామన్వెల్త్ ప్రధానుల సభకు హాజరుకారాదని ఇందిరాగాంధీ యోచిస్తున్న సూచన

లండన్, మే 23 (ఎ.పి.)

బ్రిటిష్ ప్రభుత్వంపై భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కినుక వహించారని ఇక్కడివర్గాలవారు చెబుతున్నారు. వచ్చే అక్టోబర్ లో జరగనున్న కామన్వెల్త్ అధినాయకుల సమావేశానికి పోవరు కారాదని భారత ప్రధాని యోచిస్తున్నారనికూడా వారు తెలుపుతున్నారు.

భారత ప్రధానికి రెండు విషయాల వల్ల చికాకు కలిగినదని దౌత్యవర్గాల వారు చెబుతున్నారు.

1966 నుండి ఇంతవరకు రెండు పర్యాయాలు బ్రిటిష్ ప్రధాని భారత పర్యటనను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. స్వదేశంలో చిక్కులవలన చివరకు భారత పర్యటనకు వాయిదా వేసుకొన్న బ్రిటిష్ ప్రధాని ఆ పిమ్మట కొలది కాలంలోగానే అమెరికా-దక్షిణాఫ్రికా సందర్శించడానికి పయనమయ్యారు. అందువల్ల భారతదేశాన్ని సందర్శించడమో మానుకోవడమో ఆయనే నిర్ణయించుకోవాలని భారత ప్రభుత్వం ముభావంగా ఊరుకొన్నది.

అదీగాక కామన్వెల్త్ దేశాల పౌరులకు బ్రిటన్‌లో నివసించడానికి అనుమతించే విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం విధించిన ఆంక్షలుకూడా భారతదేశానికి తీవ్ర అసంతృప్తి కలిగించాయి.

వీటికితోడు కాశ్మీర్ సమస్య విషయంలో పాక్ అనుకూల వైఖరితో బ్రిటిష్ప్రధాని చేసిన ప్రకటనలు భారత ప్రభుత్వం ఎన్నటికీ మరువజాలదు.

అంతమాత్రాన భారత- బ్రిటిష్ప్రభుత్వాలమధ్య ప్రధానమైన సంబంధాలన్నిటిపైనా ఉత్తర ప్రత్యుత్తరాల కేమీ అంతరాయం కలుగలేదు. ఉభయ దేశాలమధ్య సన్నిహిత సంబంధాల ప్రాధాన్యాన్ని ఉభయులు గుర్తించారనేది స్పష్టం.

హెలికాప్టర్ కూలి 23మంది మరణం

లాస్ ఏంజిల్స్, మే 23 (రాయిటర్)

డెస్మోయిన్ సు చూడటానికి20మంది ప్రయాణీకులను తీసుకొని వెడుతున్న హెలికాప్టర్ ప్రేలి పేలకూలగా ప్రయాణీకులు, వారితోపాటు నిర్వాహకులు మొత్తం 23మంది మరణించారు.

హెలికాప్టర్ ఇక్కడికి 15మైళ్ళు ఈశాన్యంలో కాల సాదరశాంటా నగరంపై పడ్డది.

ఈ ప్రమాదాన్ని చూచిన ఒకవ్యక్తి హెలికాప్టర్ లో నుండి పేలుడు ధ్వని వచ్చినదనీ, అది ప్రక్కకు వంగిరెండు సార్లు గిరగిరతిరిగి ఎక్కడికక్కడ ఊడిపోయి మండుతూ నేలకూలినదని చెప్పారు.

హెలికాప్టర్ లోని తరువాత ఐదుగురు మనుష్యులు ఇళ్ళపుల్లపై పడ్డారు.

1969 సెప్టెంబర్ 30 సుండి ఘనాలో తిరిగి పౌరపాలన

అక్రా, మే 23 (ఎ. ఎఫ్. పి)

ఘనాలో 1969 సెప్టెంబర్ 30వ తేదీనుండి పౌరపరిపాలన పునరుద్ధరింపబడగలదని తెల్లటెంట్ జనరల్ జోసెఫ్ అంకా నిన్నరాత్రి రేడియోలో జేతప్రజలనుదేశించి ప్రసంగిస్తూ ప్రకటించారు

వచ్చే పంపత్సరం మే నెలలో పార్టీ రహిత ప్రాతిపదికపై రాజ్యాంగ సభకు ఎన్నికలు జరుగుతాయని, మూడు నెలలలో రాజ్యాంగ రచన పూర్తి అవుతుందని, ఆ తర్వాత సెప్టెంబర్ 30 నాడు పౌరపరిపాలన ఏర్పడుతుందని ఆయన చెప్పారు

ఘనా ప్రజలు తమ రాజకీయ పరిణతను నిరూపించి పాలన వ్యవస్థలో ఈ మార్పును శాంతియుతంగా పాటించాలని కోరారు.

యు. పి. కాంగ్రెస్ ఉపాధ్యక్షుని రాజీనామా

లక్నో, మే 23 (యు. ఎన్, ఐ)

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పదవికి రాజీనామా సమర్పించిన మాజీ మంత్రి శ్రీ చతుర్భుజశర్మ తన పదవులన్నీ వదులుకొంటే రాజీనామా ఉపసంహరించుకో గలనని నిన్న ఇక్కడ ప్రకటించారు.

పి.సి.సి. కార్యవర్గాన్ని ఎన్నికల సమయాన్ని పి.సి.సి అధ్యక్షుడు శ్రీ త్రిపాఠీ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్తా కామిటీ వేయడం పట్ల నిరసనగా ఆయన రాజీనామా చేశారు.

మంచిర్యాల మున్సిపల్ పన్నుల హెచ్చింపుపై శాసనసభ్యుని విమర్శ

ఆదిలాబాదు, మే 23 (ఎ.ఎన్.ఎస్)

మంచిర్యాల పట్టణంలోని రోడ్డు మార్జిన్ల ప్రక్క చిన్నచిన్న దుకాణాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తూన్న వ్యాపారస్తులపై విధించిన మున్సిపల్ పన్నును పెంచుతూ పట్టణ మున్సిపాలిటీ గైకొన్న నిర్ణయాన్ని విమర్శిస్తూ శాసన సభ్యుడు శ్రీ. రాజమల్లు (చెన్నూరు) మంచిర్యాల పట్టణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వి. రఘురాములు విడివిడిగా ప్రకటనలు చేశారు.

శ్రీరాజమల్లు ప్రకటనలో మున్సిపాలిటీ ఇప్పుడు అమలులో ఉన్న పన్నుల రేట్లను పరిశీలిస్తే మేరకు పెంచినట్లు పేర్కొన్నారు. పన్ను రేట్ల హెచ్చింపు వల్ల పేద ఆదాయమిత్తం పెంచుతూపాయి చెల్లిస్తున్న చిన్న పెంపరు ఇప్పుడు 10 రూపాయలు చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడిందనీ. పన్నురేట్లు హెచ్చింపుచిన్న దుకాణాలవారికి భారాకరంగా తయారైనదని ఆయనఅన్నారు.

చిన్నచిన్న వ్యాపారస్తులు ముఖ్యంగా లాండ్రీలు పెట్టుకొని జీవనం సాగిస్తూన్న రజకులు, పెట్రోలు నడుపుకొంటూ జీవయాత్రజేసే కాయాబ్రహ్మణులు పళ్లదుకాణాలవార్లు మొదలైనవారు పన్నుల హెచ్చింపు కారణంగా పెక్కు ఇబ్బందులు సమస్యలను ఎదుర్కొన వలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు

పన్నులను విపరీతంగా పెంచడానికి మంచిర్యాల మున్సిపాలిటీ గైకొన్న నిర్ణయం పట్టణంలోని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొంటున్న పేదవర్గాల వారిని కలవరపరచిందనీ. పన్నురేట్ల హెచ్చింపు నిర్ణయం అమలు ప్రమాదానికి వాయిదా వేయాలని శ్రీ రాజమల్లు మంచిర్యాల మున్సిపల్ అధికారులను కోరారు.

మంచిర్యాల పట్టణపౌరులు వేసవి కాలంలో మంచినీటిని కొనుక్కొంటున్నారనీ, శ్రీ రాజమల్లు ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల పట్టణానికి రెండు మైళ్ళ దూరాన గోదావరి నది ఉన్నప్పటికి దాని నీరును పట్టణ వాసులకు సరఫరా చేయడానికి వలసిన ఏర్పాట్లు ఇంతవరకు జరగలేదనీ ఆయన చెప్పారు. గోదావరి నదీ జలాలను పైపులద్వారా ఇక్కడికి సరఫరా చేసే కార్యక్రమం అమలుకు అటు మున్సిపాలిటీగాని ఇటు ప్రభుత్వం గాని ఎలాంటి చర్యలు గైకొనలేదని ఆయన అన్నారు. అసలాదాదు జిల్లాలో ప్రముఖ పారిశ్రామిక వాణిజ్య కేంద్రంగా మంచిర్యాల పట్టణ పేరుపొందినదనీ ఈ పట్టణ పౌరులకు కనీస జీవనావసరాలు కల్పించే విషయాన్ని విస్మరించరాదని శ్రీ రాజమల్లు ప్రకటనలో తెలియజేశారు. మంచిర్యాల పట్టణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రఘురాములు తమ ప్రకటనలో రోడ్డుమార్జిన్లలోని చిన్న దుకాణాల వార్లు నెలింత వలసిన పన్నులను పెంచడం మున్సిపాలిటీ గైకొన్న నిర్ణయం అనుచితమైనదనీఅన్నారు పన్నులను పెంచడం మున్సిపాలిటీ గైకొన్న ఈ నిర్ణయం పట్టణంలోని సామాన్య ప్రజానీకాన్ని ఆందోళనలో ముంచెత్తిందని ఆయన తెలిపారు. మంచిర్యాల మున్సిపాలిటీ ధనికుల వద్ద నుండి ముఖ్యంగా సిమెంట్ ఫ్యాక్టరీలాంటి కారీపరిశ్రమల నుండి పన్నులు వసూలు చేయడం లేదనీ, పట్టణంలోని పేద తరగతి పేదవర్గాలకు పన్నుల భారం పెంచుతున్నారని ఆరోపించారు పన్నుల విధింపు విషయంలో అవలంబిస్తున్న పద్ధతిని మార్చుకోవాలని ఆయన మున్సిపల్ అధికారులకు హెచ్చరిక చేస్తారు.

సాక్షుల కోసం నిరీక్షణ

త్రివేండ్రం, మే 23 (పి.టి.ఐ)

కైరళేలో భద్రత విషయాలను గురించి దర్యాప్తు జరుపుతున్న పన్నెండుమంది సభ్యుల ఉన్నతాధికార సంఘం నిన్న గంటల తరబడి విరోధించినప్పటికీ సాక్ష్యమివ్వడానికి ఒక్కరూ రాకపోయేసరికి విసుగుతో ఈ రోజుకు సమావేశాన్ని ముగించుకోవలసి వచ్చినది.

జ్యాపార, వాణిజ్యవర్గాలు, ప్రజాప్రతినిధులనుండి సాక్ష్యం సేకరించడానికిగాను ఉన్నతాధికార సంఘం నిన్న ఇక్కడికి వచ్చినది కమిటీవారు రేపు అధికారులను కలుసుకొని చర్చలు జరుపుతారు.

ఈ కమిటీకి శ్రీ కాంజిలాల్ పా అధ్యక్షుడు. 1968లో ఈ కమిటీ ఏర్పాటైనది

కైరళేలో ప్రమాదకర భద్రత ఏర్పాట్లను గురించి, నేరాలను తగ్గించడానికి గైకొనవలసిన చర్యలను గురించి ఈ కమిటీ దర్యాప్తు జరుపుతున్నది.

కాన్‌బెరానుండి ప్రధాని ఇందిరాగాంధీ మెల్బోర్నే ప్రయాణం

కాన్‌బెరా మే 23 (రాయిటర్)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఇక్కడినుండి మెల్బోర్నే ప్రయాణమై వెళ్ళనున్నారు. అమెకు సకల లాంఛనాలతో వీడ్కోలు నిచ్చారు.

ఫెడరల్ రాజధానిగా ఏర్పడిన కాన్‌బెరా విమానాశ్రయంలో ఆస్ట్రేలియా ప్రధాని జాన్ గోర్టన్, ఆయన సతీమణి ప్రధానికి వీడ్కోలు నిచ్చారు.

ఆస్ట్రేలియాలో ప్రధాని వారం రోజులపాటు జరుగనున్న పర్యటన కార్యక్రమంలో మెల్బోర్నే పర్యటన ముఖ్యమైనది అక్కడ ఉన్నన్ని కార్యక్రమాలు అమెకు వారికార్యాలవు.

మెల్బోర్నేలో ఆమెకు కాలుగు రోజుల ప్రసంగించవలసి ఉన్నది.

ఉజ్జయినిలో సోషలిస్టు ప్రదర్శకుల అరెస్టు

ఉజ

ప్రజాస్వామ్య విధానమే భారత, ఆస్ట్రేలియాల మైత్రికి కీలకం

ప్రధాని ఇందిరాగాంధీ అభిభాషణ

మెల్‌బోర్న్, మే 23 (రాయిటర్)

తన పర్యటన భారత ఆస్ట్రేలియాల మధ్య మైత్రిని మరింతగా దృఢంచేయాలని ప్రధాని ఇందిరాగాంధీ నేడిక్కడ విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం తన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు.

ప్రధాని ఇందిరాగాంధీ ప్రసంగించడానికై లేచి నిలబడడంతోనే 200 మంది అతిథులు లేచి నిలబడి కరతాళధ్వనులు చేశారు.

పార్లమెంటరీ వ్యవస్థ ఆసేదే ఉభయ దేశాలమధ్య దృఢమైన బంధమని ప్రధాని అన్నారు.

భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం ఏమిచేసినా సరే రాష్ట్రప్రభుత్వాలు ఎల్లప్పుడు అవంతృప్తితోనే ఉంటాయని ఆమె అన్నారు. ఈ విందు ఏర్పాటు చేసింది విక్టోరియా రాష్ట్రప్రభుత్వ నాయకుడు కావడంతో అతిథులు నవ్వారు.

ఆర్థిక వ్యవహారాలలో ఫెడరల్ ప్రభుత్వానికి అత్యంత నిశితంగా విమర్శించేవారిలో విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వ నాయకుడు డర్ హెన్రీ బోల్ట్ ప్రముఖుడు.

భారత పార్లమెంటు కేవలం కాంగ్రెస్ ప్రాయమైనది కాదనీ, ప్రజాస్వామిక విస్తృత ప్రభుత్వ వ్యవస్థకు అది శిఖరాగ్రమనీ, రాష్ట్ర శాసనసభల క్రింద గ్రామ, సమితి, జిల్లా మండలులనే మూడు స్థాయిలున్నాయనీ ఆమె వివరించారు.

గ్రామ పంచాయతీలు ప్రాచీనకాలపు ప్రజాస్వామ్య సంప్రదాయానుగుణమైనవనీ, ఈ వ్యవస్థలోని అంతర్గత పటిష్టతవల్లనే భారతదేశం వెక్కు దండయాత్రలను అంతర్యుద్ధాలను తట్టుకొని నిలిచినదని ఆమె అన్నారు.

తొలుత దేశాన్ని పరిపాలించిన నాయకులు మహోన్నతులు, అపరిమితంగా ప్రజాభిమానాన్ని చూరగొన్నవారు కావడం, ప్రజలు యావన్మంది వారి నాయకత్వాన సంఘటితులై నిలవడంతో భారతదేశంలో ప్రజాస్వామ్యం సుస్థిరమైనదని, ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు.

అభివృద్ధికి ఉవయోగించుకోని పక్షంలో ప్రజాస్వామ్యం మదజాలదనీ, అన్నార్తులు, దరిద్రులు అయిన ప్రజలకు కేవలం వోటు అనేదే ఉపశమనం కలిగించజాలదనీ ఆమె అన్నారు.

ప్రధానమంత్రిగా శ్రీమతి ఇందిరాగాంధీ చేపట్టిన గురుతర కార్యభారం పట్ల ఆస్ట్రేలియా ప్రజలకు ప్రశంసాభావం ఉన్నదని సర్ హెన్రీ బోల్ట్ అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ తలపెట్టిన ప్రణాళికలూ, పథకాలు, ఆదర్శాలు సఫలం కాగలవనే విశ్వాసంతో తమదేశ ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు.

ప్రధాని ఇందిరాగాంధికి నేడిక్కడ పౌరసన్మానం జరగనున్నది.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి మాస్కోరాక

మాస్కో, మే 23 (ఎపి)

వియత్నామ్ సమస్యపై సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికోతో చర్చలు జరిపేందుకై బ్రిటిష్ విదేశాంగ మంత్రి మైకేల్ స్టీవర్డ్ నిన్న మాస్కోకు వచ్చారు.

అంధులకు విద్యను బోధించే వారికి ఉపకార వేతనాలు

న్యూఢిల్లీ, మే 23

అంధులకు సంబంధించిన రాయల్ కామన్వెల్త్ సంఘం వారు (లండన్) మంజూరు చేసిన విద్యా ఉపకార వేతనాల కొరకు సాంఘిక సంక్షేమశాఖ,

అంధులకు విద్యను బోధించే అధ్యాపకులనుండి అంధుల సంక్షేమానికి సంబంధించిన వ్యవహారాలను నిర్వహించే ఇతరులనుంచి దరఖాస్తులను ఆహ్వానించింది 1968 జూన్ 30వ తేదీలోగా అందేట్టుగా సాంఘిక సంక్షేమశాఖకు దరఖాస్తులను పంపాలి.

అంధులకు ఉద్దేశించబడి, ప్రభుత్వ పరిగణన పొందిన సంస్థలలో విద్యాబోధనలో కానీ, పారిపాలనా విషయాలలో కానీ ఐదేళ్లు అనుభవం వున్న పట్టభద్రులు దరఖాస్తులు పంపవచ్చును.

దరఖాస్తు ఫారాలను, ఇతర సమాచారాన్ని, కమీషనర్ ఫర్ పోపుల్ వెల్ఫేర్, శాస్త్రి భవనం, న్యూఢిల్లీ, చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చును.

కాంగ్రెసేతర ప్రభుత్వాల పట్ల జనసంఘ వైఖరి పునఃపరిశీలన

న్యూఢిల్లీ, మే 23 (యు,ఎన్,ఐ)

కాంగ్రెసేతర ప్రభుత్వాలతో జనసంఘం తన సంబంధాలను పునఃపరిశీలించు కోనున్నదని ఇక్కడ అధికారికంగా తెలుస్తున్నది. జూన్ 13 నుండి 15 వరకు జనసంఘ కేంద్ర పార్లమెంటరీ బోర్డు, వర్కింగ్ కమిటీ గౌహతిలో సమావేశమై ఈ విషయాన్ని పరిశీలిస్తాయి.

ఐక్య సంఘటనలో చేరకుండా బయట ఉంటూనే ఐక్య సంఘటన మంత్రివర్గాలను బలపరిచే ప్రస్తుత విధానానికి వ్యతిరేకిస్తాయనీ, అయితే జనసంఘం కూడా మంత్రివర్గంలో క్రియాత్మకంగా పాల్గొనడమో లేదా ప్రతిపక్షంగా వ్యవహరించడమో చేయాలనిఒకవర్గంగట్టిగా అభిప్రాయపడుతున్నది.

హర్యానా మధ్యాంతర ఎన్నికలలో పార్టీ దెబ్బతిన్నదృష్ట్యా ఆ వర్గానికి ఈ అభిప్రాయం మరింత బలపడినట్టు స్పష్టమవుతున్నది.

పరిపాలనలో జనసంఘం కూడా భాగస్వామ్యంవంచుకుని ఉన్నట్టయితే ఎన్నికలలో ఇంతపరాజయం పొందేది కాదని వారి అభిప్రాయం.

గౌహతి సమావేశంలో బెంగాల్, ఉత్తర ప్రదేశ్ మధ్యాంతర ఎన్నికల పట్ల అస్సాం పునర్ వ్యవస్థీకరణ, నాలుగవ పరిణామిక, మతకల్లోలాలు, హరిజనులపై అత్యాచారాలపట్ల పార్టీతన వైఖరిని నిర్ణయిస్తుంది.

మధ్యప్రదేశ్‌లోని సంయుక్త విధాయక్ దళ్ మంత్రివర్గంలో జనసంఘం చేరే విషయమై పార్లమెంటరీ బోర్డు పరిశీలిస్తుంది.

బెంగాల్, ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో ఎవరెవరికో ఎటువంటి వర్తుళాట్లు చేయకోవాలో కూడా నిర్ణయిస్తారు.

అస్సాం పునర్ వ్యవస్థీకరణ సమస్యను కొంచెం కొంచెంగా పరిష్కరించే ప్రయత్నాలపట్ల జనసంఘం వ్యతిరేకతను ప్రకటించినది. రాజకీయ ఆర్థిక, రక్షణ సంబంధమైన అంశాలను త్రివుర రాష్ట్రాలాండ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమస్యలు పరిష్కారం సూచించడానికి ఉన్నతాధికార సంఘాన్నొక దానిని నియమించాలని గౌహతిసభకోరే అవకాశాలు ఉన్నాయి

కాలుగవ ప్రణాళికలో దేశంలోని వనరులపై వే ఆధారపడాలన్న ప్రభుత్వ వైఖరి జనసంఘానికి సంతృప్తినిచ్చింది.

మతకల్లోలాలపై పార్టీనియమించిన త్రిసభ్య పార్లమెంటరీ కమిటీ సిద్ధపరచిన నివేదికను, హరిజనులపై అత్యాచారాలకు సంబంధించిన మరో నివేదికను కూడా జనసంఘం చర్చిస్తుంది.

అంతర్జాతీయ ప్రెస్ ఇనిస్టిట్యూట్ వార్షిక సమావేశం

సైరోబి, మే 23

అంతర్జాతీయ ప్రెస్ ఇనిస్టిట్యూట్ 17వ వార్షిక సమావేశం జూన్ 5న ఇక్కడ జరుగుతుంది. 200 మంది సంపాదకులు పత్రికా కర్తలు సమావేశానికి హాజరౌతారు.

జానకి ఇండస్ట్రీస్ వారి
JK బ్రాండ్
శ్రీనివాస్ ఇంజినీరింగ్ కంపెనీ, గాంధీనగర్
టాటా దుకాణం, మధురై

హైదరాబాద్ పిలుపు

మీ దీర్ఘమైన వ్యాధులకు
కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ
వైద్యవాచస్పతిని
సంప్రదించండి :

హైదరాబాద్: 1968 జూన్ 1,2 తేదీలు: కింగ్‌కోఠీరోడ్‌లోని శాన్ మహల్ హోటల్‌నందు ఉ: 7-30నుండి 1-00 గంట, సాయంత్రం 4-00 నుండి 7-00 గంటల వరకు. ఫోన్: 35591.

సమయం మించకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.

పై కార్యక్రమాన్ని గమనించి, వారి అనుభవపూర్వకమైన వైద్య సలహాను పొందండి.

గుండెజబ్బులు, నరముల బలహీనత అజీర్ణము, రక్తదోషము, పిచ్చి, హిస్టీరియా, చక్కెరజబ్బులు, లుకోడర్మ, భగందరవ్యాధి, ఉబ్బసం మూలశంక, సినసి. మరియు అనేక ఇతర దీర్ఘమైన వ్యాధులు.

కల్పఫార్మసీ
నవరత్నచౌక్
కపూర్తల రోడ్
జలంధర్ సిటీ.

చక్కగా వ్రాయుటకు!



పెగోడా
పాంటెక్ పెన్ మరియు బాల్ పెన్‌లను కొనండి
అందరికీ అందుబాటు ధరలో
పెన్‌క్రాఫ్ట్ ఏజెన్సీ (ఇండియా)
INTER PA-3/48 TL

14 వేల ఉపాధ్యాయుల తొలగింపు ఉత్తర్వు రద్దుకై అభ్యర్థన

అవసరమైతే ప్రత్యక్షచర్య ప్రారంభించడానికి వివిధ సంఘాల సంసిద్ధత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 23

30 మంది విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయుడు ఉండాలని విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని ఈ మధ్య మార్చినందువల్ల ఆ కొత్త లెక్క ప్రకారం అవసరానికి మించి ఉన్నారనే వెపంతో 14 వేల మంది ఉపాధ్యాయులను తొలగిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును వెంటనే ఉపసంహరించుకోవాలని వివిధ అధ్యాపక సంఘాల నాయకులు నేడుప్రభుత్వాన్నికోరారు.

పత్రికావిలేకరుల గోష్ఠిలో మాట్లాడుతున్న ఆనాయకులు రేపు సమావేశం కానున్న మంత్రివర్గం ఈ విషయాన్ని పునఃపరిశీలించి తొలిఉత్తర్వును ఉపసంహరించుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

అది జరగనిపక్షంలో ఉపాధ్యాయ సంఘం ప్రత్యక్ష చర్యకు కార్యక్రమం చేపట్టగలదన్నారు. మంత్రివర్గంగ్రహించి నిర్ణయాలు ఆధారంగా పరిస్థితిని పరిశీలించి తగు నిర్ణయంగైకొనడానికి వివిధ ఉపాధ్యాయ సంఘాల కార్యవర్గాలు ఈ నెల ఆఖరువారంలో సమావేశమవుతాయని వారు తెలిపారు.

కౌన్సిల్ సభ్యుడు శ్రీపి.శ్రీరామమూర్తి, రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ శ్యామసుందర్ రిట్రెంచ్‌మెంట్ హానీ అప్పుడే ప్రారంభమైనదని, హైదరాబాద్ జిల్లాలోని సుమారు 700మంది టీచర్లకు ఇదివరకే నోటీసులు అందాయని విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ క్రింద పనిచేస్తున్న స్కూళ్ళ పరిస్థితికూడా ఇలాగే ఉన్నదన్నారు.

ప్రభుత్వనిర్ణయంపట్ల ఆందోళనను ప్రకటిస్తూ జిల్లాలనుండి ఉపాధ్యాయుల కేంద్రసంఘ కార్యాలయానికి రోజూ ఎన్నో ఉత్తరాలు వస్తున్నాయనివ్యక్తులు కూడా వస్తున్నారని తెలిపారు.

ఈ ఉత్తర్వువల్ల ఉద్యోగాలు కోల్పోయే ఉపాధ్యాయులలో ఎక్కువమంది పెద్దవారేనని అని ప్రభుత్వం సంజాయిషీ చెబుతున్నదని, అయితే వీరంతా పదేళ్ళకుపైబడ్డ సర్వీసుకల వారని, అందుచేత వారి పెద్దవారి తనం ఏనాడోపోయినదని శ్రీ శ్యామసుందర్ అన్నారు.

అలాగే శిక్షణ పొందిన వారు దొరకనందున నిర్బంధ ప్రాథమిక విద్యా కార్యక్రమం క్రింద పలువురు శిక్షణ పొందని ఉపాధ్యాయులను నియమించారని, ఈరోజు వారందరినీ నిష్పత్తి మార్చడమన్న సాకుతో ఉద్యోగాలలో నుండి తీసివేయడం ధర్మమా అనిఆయన ప్రశ్నించారు.

శ్రీ శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఈ కొత్త నిష్పత్తికి వెనుక ఉన్న హేతువేదో అర్థంకావడంలేదని విద్యనుసామాన్యనిఅందుబాటులోకితీసుకురావడానికి గ్రామాలలో స్థానిక సంస్థలు లాభపాటి కాని ఏకోపాధ్యాయ పాఠశాలలను ఎన్నింటినో నెలకొల్పాయని, ఈ ఉత్తర్వువల్ల అటువంటి పాఠశాలలను మూసివేయవలసి వస్తుందని గ్రామాలలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు విద్యా సౌకర్యాలు తగ్గించినట్టు అవుతుందని అన్నారు.

రాష్ట్రంలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉన్నదని ఈ కొత్త ఉత్తర్వువల్ల విద్యాసామాన్యతకి మరింత దూరమై పోతుందని శ్రీ శ్రీరామమూర్తి అన్నారు.

మద్రాసురాష్ట్రంలో అక్షరాస్యత 25శాతానికి పైన, మైసూరులో 31 శాతానికి పైన ఉండగా ఆంధ్రలో ఇది 21శాతమేనని, దేశమంతటికీ కలిపి పరాసరి లెక్కకడితే 24 శాతం అక్షరాస్యత ఉంటుందని అవిధంగా జాతీయ పరాసరికన్న మన రాష్ట్రంలో అక్షరాస్యత తక్కువని, తెలంగాణాలో మరీ తక్కువ అంటే 17 శాతమని ఆయన వెల్లడించారు. ఈ సంఖ్యలు చూసైనా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలన్నారు.

విలియమ్‌మిల్లర్ కోరమండల్ మేనేజరుగా నియామకం

సికిందరాబాద్ మే 23

విలియమ్‌మిల్లర్ ను ఇ.జె. ఎర్వేషన్ స్థానే విశాఖపట్నంలోని ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీకి జనరల్ మేనేజరుగా ఈనెల 1న నియమించినట్టు కోరమండల్ ఫెర్టిలైజర్ల సంస్థ ఒక ప్రకటన చేసింది. ఇ.జె. ఎర్వేషన్‌కు అమెరికాలోశస్త్రచికిత్సజరిగి అస్వస్థులై ఉన్నారని, ఆయన భారతదేశానికి తిరిగివచ్చే అవకాశం లేనందున ఆయన స్థానే విలియమ్‌మిల్లరును నియమించినట్టు ప్రకటనలో పేర్కొన్నది.

నార్సింగిలో మూడు గుడిసెలు దగ్ధం

హైదరాబాద్, మే 23

హైదరాబాదుజిల్లా హార్సింగి గ్రామములో ఈ నెల 21వ తేదీ ఉదయం సంభవించిన అగ్నిప్రమాదంలో మూడు పూరిగుడిసెలు దగ్ధమైనవి. ఈ మూడు ఇళ్లు బిచ్చగాళ్ళవి. 500 రూపాయల ఆస్తినష్టమైనట్టు అంచనావేశారు.



ఆగండి!
నాణ్యమైన వస్త్రం నిజంగా ఎక్కువ వ్యయకారకమా?

అది ట్విన్ టస్కర్ అయితే మాత్రం కాదు! ఈ వస్త్రంలోని నైపుణ్యాన్ని మీరు ఉన్నతపరచారు. మధుర మిల్స్ వారి భారీ ఉత్పత్తి అవకాశములవలన గట్టితనము, ఎక్కువకాలం మన్నిక, అద్భుతమైన పనితనము, సరసమైన ధర నిర్ణయము సాధ్య పడినవి జ్ఞాపకముంచుకొనండి. సరసమైన ధరకు అనింధే నాణ్యతకు ట్విన్ టస్కర్!

మధుర మిల్స్ కంపెనీ లిమిటెడ్, మధురై
మేనేజింగ్ ఏజెంట్లు ఎ & ఎఫ్ హార్వే లిమిటెడ్
హార్వే
ట్విన్ టస్కర్
వస్త్రాలు
సరసమైన ధరకు నాణ్యత!
మధురకు చేరిన హార్వేన్

పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్ యువతికి
పేరు సూచించు పోటీ

ఈ సంవత్సరములో ఉద్రేకమైన పోటీయిదే! ఆలోచించి చూడండి: మీకు మాత్రము ఒక హెరల్డ్ లేక లేంబ్రెట్టా బహుమానంగా లభిస్తే—అహా, మరేం కావాలి! ఇవే కాక 150 ఇతర బహుమానములు కూడ వున్నాయి. ఈ పోటీలో పాల్గొనుట ఎంత ప్రియమైన పని—సైగ. యీ పోటీ ఎంతో సులభమైనది మరియు ముచ్చటయైనది... డ్రీమ్‌ఫ్లవర్ వనితకు ఒక పేరు సూచించండి — మీకు నచ్చిన, అమెకు అనుగుణ్యమైన ఒక మంచి పేరు ఏపేరు డ్రీమ్‌ఫ్లవర్ గర్ల్‌కు సరిపడుతుందో— కష్టపడకండి, మనసు మనసు పరిమళము అందము సమపాళ్లలో నుండు పేరు—యిప్పుడే ఎంచుకోండి... తత్పశ్చాత్ యీ వాక్యము పూర్తిచెయ్యండి నేనుపాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ వాడుటకు కారణమేమనగా....

మీ కూపనును ఇప్పుడే పంపండి:

• మీరు ఎన్ని కూపనులనైనా పంపవచ్చును. కాని ప్రతి కూపనుతోనూ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్‌యొక్క మీడియం లేక లార్జ్ సైజు డబ్బాయొక్క ఒక మూతను, లేక ఫ్యామిలీ సైజు డబ్బా (392 గ్రా) కొన్న యెడల, దానికి దుకాణదారుడు యిచ్చిన బిల్లును పంప వలెను.
• చీఫ్ బ్రో.పాండ్స్, జె. వాల్టర్ థాంప్సన్ సంస్థల ఉద్యోగులు వారి బంధువుల తప్ప భారత దేశములో నివసిస్తున్న వారందరూ యీ పోటీలో పాల్గొన వచ్చును
• పోటీ పత్రములను ప్రత్యేక మయిన న్యాయనిర్ణేతలు పరీక్షించి తీర్పు ఇచ్చెదరు. వారి నిర్ణయము తుది నిర్ణయము. దీనిమీద వుత్తర ప్రత్యుత్తరములు చేయబడవు. మొదట రెండు బహుమానములను గెలిచే వారి పేర్లు పత్రికలలో ప్రకటింప బడతాయి. ఇతర 150 బహుమానములను గెలిచే వారికి అవార్డు ఉత్తరము ద్వారా తెలుపబడుతుంది.
• పోటీ కాలపరిమితి జూలైలోపు చక్కబడినవి మాత్రమే లభించును.
చివరి తేదీ: 15 జూలై 1968.

పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్
తమలో మెత్తని మేలు రకం టాల్క్

పోటీ పత్రము
పెద్ద అక్షరములలో వ్రాయండి
చీఫ్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్,
13, గనర్‌దో స్ట్రీట్, బొంబాయి-1
డ్రీమ్ ఫ్లవర్ వనితకు నేను సూచించే పేరు: .....
ఈ వాక్యమును పూర్తి చెయండి: నేను పాండ్స్ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్‌ను వాడుతున్నాను, ఎందుకంటే .....
నా పేరు: .....
ఎడ్రెస్సు: .....
..... తేదీ: .....
దుకాణ దారుడుయొక్క పేరు మరియు ఎడ్రెస్సు: .....
మరవ కండి: ప్రతి కూపనులోనూ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్‌యొక్క మీడియం లేక లార్జ్ సైజు డబ్బాయొక్క ఒక మూతను, లేక ఫ్యామిలీ సైజు డబ్బా కొన్న బిల్లును పంప వలెను.
చీఫ్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతలో యు.ఎస్.ఎ లో స్థాపించ బడినది)

పుష్కలంగా పంటలను పండించుకోండి



పర్కింగ్‌టన్-సింప్సన్
టైప్ DM మోనోబ్లాక్ సెంట్రిఫ్యూగల్
పంపులతో
దయచేసి చూడండి:
బీకాన్
బెస్ట్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
13/15, నార్త్ టెస్ట్ రోడ్, మద్రాసు-1.
(పంప్ ఫాక్టరీలు: మద్రాసు & బెంగుళూరు)
ఆంధ్ర ప్రదేశ్‌లో మా శాఖలు:
• 27-23-24, గోపాల రెడ్డి రోడ్ గవర్నర్ పేట, విజయవాడ-2
• 183/184, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్
• త్రైయాగ కోర్టు, పోర్ట్ స్ట్రీట్, విశాఖపట్నం

జిల్లాల నుండివచ్చే బస్సులు ఆగడానికి ప్రత్యేక వసతి

సిటీ బస్సుడిపోవద్ద ఏర్పాటు చేయడానికి రోడ్డురవాణా కార్పొరేషన్ చర్యలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 23

హైదరాబాద్-రాయచూర్ మధ్య ఆర్. టి. సి. వారు రేపటినుండి బస్సు సర్వీసు ప్రారంభిస్తున్నారు. ఈ బస్సు 216 కిలోమీటర్లు అయిదున్నర గంటలలో ప్రయాణం చేస్తుంది. రాత్రిబస్సు రాత్రి 10-30 గంటలకు బయల్దేరి రాయచూర్‌కు తెల్లవారు జామున 4 గంటలకు చేరుకొంటుంది. పగటిపూట రాయచూర్‌కు వెళ్ళడానికి ఇదివరకే మూడు సర్వీసులున్నాయి.

నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాద్, గిద్దలూరు మధ్యనడుపుతూ రేపటినుండి ఒక బస్సుసర్వీసు ఏర్పాటు చేస్తున్నారు. నాగార్జునసాగర్, మాచెర్ల, మార్కాపూర్, కంభంమీదుగా వెళ్ళే ఈ బస్సు ఈ సిటీ బస్సుడిపో నుండి సాయంత్రం 5-30కు బయలుదేరి గిద్దలూరుకు మధ్యాహ్నం 2-30 గంటలకు చేరుకొంటుంది.

ఇప్పటి సిటీబస్సుడిపో నుండి శ్రీశాలం, విశాఖపట్నం జిల్లాలు తప్ప తక్కిన అన్ని జిల్లాలకు బస్సులు వెడుతున్నాయి. గోదావరిపైన రైలురోడ్డు వంతెన తయారుకాగానే ఈ రెండు ఉత్తరాదిజిల్లాలకు కూడా నగరంనుండి బస్సులు వేస్తారు.

హైదరాబాద్ నుండి బెంగుళూరుకు వరకు సర్వీసు ఇదివరకే నడుస్తున్నది. ఇటీవల కార్పొరేషన్ సాధించిన మన విజయాలలో బెంగుళూరు సర్వీసు ఒకటి ఈ బస్సు 4 1/2 గంటలలో 590 కిలోమీటర్లు ప్రయాణం చేసి బెంగుళూరు చేరుకొంటుంది. బెంగుళూరుకు మరోసర్వీసు కూడా ఏర్పాటు చేయబోతున్నారు.

సిటీ డిపోనుండి గత సంవత్సరం 168 బస్సులు వెళ్ళేవి. ఈ సంవత్సరం ఈ సంఖ్య 280కి పెరిగింది. సిటీ బస్సుడిపో వద్ద అన్ని బస్సులు వచ్చి ఆగేచోట ప్రయాణీకులు బస్సులు దిగేందుకు ఒక స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ నిర్ణయించింది. వచ్చేవారం రెండవ వారం వరకు ఈ స్టేషన్ తయారు కావచ్చు.

సిటీడిపోవద్ద ఒక కేంటీన్ ఏర్పాటు చేశారు. రోజూ వచ్చిపోయే 15000 మంది ప్రయాణీకులలోనుండి ఒక సామాన్య గది విశ్రాంతిగదులు ఏర్పాటు చేశారు, శిక్షణ పొందిన వ్యక్తులతో విభారణ కేంద్రాలు కూడా ఏర్పాటు చేశారు.

హైదరాబాద్-విజయవాడ మధ్య పాత్రెళ్ళే సర్వీసుకూడా ప్రారంభించారు. రాష్ట్రంలోని పెక్కు పట్టణాలకు రాజధానినగరానికి మధ్య రాకపోకలు త్వరితంగా సాగడానికి వీలుగా సిటీ బస్సుడిపోను ఇంకా విస్తరించవలసి ఉంది.

మంత్రుల పర్యటన

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి మే 26వతేది సాయంత్రం 4-30 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ వెళ్ళి అచ్చటరాజకీయ మహాసభను ప్రారంభించి అదేరోజు రాత్రి రాజధానికి తిరిగివస్తారు.

* * *

రెవెన్యూ, పౌరసరఫరా శాఖల మంత్రి శ్రీ వి. రాజు మే 27వ తేదీన హైదరాబాదునుంచి ఏలూరు వెళ్తారు. మర్నాడు ఏలూరుతూర్పులాక్ వద్ద నివేశన స్థలాలకు పట్టాలు పంపిణీచేస్తారు. జిల్లా సహకార కేంద్రబ్యాంకు సంస్థోత్సవాలకు హాజరవుతారు తణుకులో ఆంధ్రప్రదేశ్ గ్రామీణకార్మిక సంఘం వార్షిక సభకు అధ్యక్షతవహిస్తారు. శ్రీ శాల సరస్వతి శ్రీనివాసాన్ని సందర్శిస్తారు. 29వతేదీన దుగ్గిరాల, పానీపరవు పేట గ్రామాలలో అనావృష్టికి గురైన ప్రదేశాలను సందర్శిస్తారు. ఏలూరులో హరిజన శాలనీని సందర్శిస్తారు. బహిరంగ సభలో ప్రసంగిస్తారు. మే 30వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

* * *

మునిసిపల్ పరిపాలన, అటవీశాఖల మంత్రి శ్రీ ఎన్. చెంచురామానాయుడు జూన్ 6వతేదీన విమానంలో హైదరాబాదునుంచి బెంగుళూరువెళ్తారు. 7.8వ తేదీలలో అచ్చటి అటవీ విషయాల కేంద్రకార్యాలయ సమావేశానికి హాజరవుతారు 9వ తేదీన జూన్ నూ. 10వ తేదీన ఢంగెలిలోని ఇండియన్ ప్లైవుడ్ ఫ్యాక్టరీ, వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్స్‌ను, 11వ తేదీన బెల్లాం, జాంబాయిలనూ సందర్శించి 12వతేదీన హైదరాబాదు చేరుకుంటారు

తూర్పుగోదావరి జిల్లా ఫిల్ము శాఖ ప్రాంతీయ కార్యాలయం కోసం బొంబాయిలో భవనం

న్యూఢిల్లీ, మే 23

ఫిల్ము శాఖ కాలూరు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయడానికి చలనచిత్రాలు తీయడానికి ఉపయుక్తం అయే ప్రదేశాలకు ఏర్పాటుచేయడానికిగాను బొంబాయిలో అసేంబ్లీ అంతస్తుల భవనం ఈ సంవత్సరంలో నిర్మించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ఈ భవనం నిర్మించడానికి ప్రాంతీయకార్యాలయం ఏర్పాటుచేయడానికిగాను ఇచ్చిన రూం 10లక్షలతో కలుపుకొని ఈ సంవత్సరం, ఫిల్ము విభాగానికి కోటి 54లక్షల 28వేల రూపాయలు కేటాయించారు. ప్రస్తుత సంవత్సరంలో ఫిబ్రవరి నెల ఆఖరువరకు ఫిల్ము విభాగానికి 81లక్షల 14వేలరూపాయిలు అదాయంవచ్చింది. ఈ ఫిల్ము విభాగంలో ఈసంవత్సరం 90 డాక్యుమెంటరీచిత్రాలు కాలుగు ప్రత్యేక వార్తాచిత్రాలతోసహా మొత్తం 56 వార్తాచిత్రాలు నిర్మిస్తారు. ఈ చిత్రాల నిర్మాణం విషయంలో కుటుంబ నియంత్రణ అధికారాలోత్సవ తికివంటి జాతీయ ప్రాముఖ్యంగల అంశాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వడం జరుగుతుంది.

ఈవిభాగంలో ఇంగ్లీషులోనూ 13 భారతీయ భాషలలోనూ డాక్యుమెంటరీ చిత్రాలు చిన్నదలనచిత్రాలు తీస్తున్నారు. దేశంలో వివిధ ప్రాంతాలలోని చలనచిత్ర ప్రదర్శనమందిరాలలో ప్రదర్శించేదుకుగాను ఫిల్ము శాఖకు వసతులు 80,000కాలా సరఫరా అవుతున్నాయి. 1948లో ఏర్పాటైన ఈ విభాగంలో ప్రజలకు వివిధ విషయాలకు సంబంధించిన సమాచారం తెలియచేయడానికి విద్యావ్యాప్తికి సాంస్కృతికాభివృద్ధి సాధనకూ అవసరమయే రకరకాల వార్తా చిత్రాలూ డాక్యుమెంటరీ చిత్రాలూ, ఇతర చిత్రాలూ నిర్మిస్తున్నారు. ఈ ఫిల్ము విభాగంలో ఏటా మొత్తం 140చిత్రాలు తీస్తున్నారు.

పాకిస్తాన్ కంటే భారత వైమానిక దళం శక్తి అనేకరెట్లు అభివృద్ధి

న్యూఢిల్లీ, మే 23 (పిటిఐ)

భారత వైమానికదళం శక్తిసామర్థ్యాలు 1965 సంవత్సరం నాటికంటే బాలాచరకు మెరుగైనట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

పాకిస్తాన్ వైమానికదళం కంటే మన వైమానికదళం నిస్సందేహంగా శక్తివంతంగా ఉందని ఈ వర్గాలవారు విశ్వాసంతో చెప్పారు.

1965 సంవత్సర యుద్ధంలో మన వైమానికదళం బలహీనత లేదా రక్షణ సంబంధాలు సరిగా లేకపోవడం కాని ఇప్పుడు వివిధ దేశాలనుండి రక్షణ యంత్ర పరికరాలు తెప్పించారు. వాటిని నడిపే సాంకేతికజ్ఞులను రప్పించి శిక్షణకూడా ఇప్పించారు.

పాకిస్తాన్ అమెరికా నుండి ఎఫ్ 86 విమానాలు, ఫ్రాన్స్ నుండి మిరాజ్ 3 విమానాలు, చైనా నుండి మిగ్ 19 విమానాలు, ఐ. ఎల్. 28 విమానాలు సంపాదించి తనశక్తిని ఇనుమడించుకున్నప్పటికీ పైలట్లు, సాంకేతికజ్ఞులు లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది.

చైనా నుండి తెచ్చు విమానాల విషయంలో కూడా పాకిస్తాన్‌కు అంత సంతోషంగా లేదు. ఇవి కొన్నేళ్ళక్రితం రష్యా నుండి చైనా తెచ్చుకున్నటువంటివి. పాతబడిపోయిన సరుకు వీటికి విడిభాగాలు దొరకక పోవడం పెద్ద సమస్యగా ఉంది. అందుచేత వాటి విడిభాగాలు సరఫరా చేయాలని పాకిస్తాన్ ఇటీవల కొనగిన్‌ను కోరినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

భారత దేశానికి స్వంతంగా తయారు చేసుకున్న విమానాలు కాక బ్రిటన్, ఫ్రాన్సు సోవియట్ యూనియన్ అమెరికా నుండి సంపాదించుకున్న విమానాలు కూడా ఉన్నాయి.

పశ్చైనా ఒక చోటినుండి తెప్పించుకోవడం ప్రమాద భరితం కాబటి అన్ని చోట్లనుండి సంపాదించడం మంచిదని ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నది. ఒకే సమూహ విమానాలుంటే అందులో ఏ ఒక భాగం చెడిపోయినా విమానాలన్నీ పనికి రాకుండా పోయే ప్రమాదముంది.

భారత వైమానిక దళం ఉత్పత్తి విషయంలో ఒక దశాబ్దంలోగా స్వయం పోషకం కాగలదని ఈ వర్గాలవారు చెప్పారు ఈ లోపల ఇతర దేశాలమీద ఆధారపడడం తప్పదు.

ఐక్య జర్మనీ రివిట్ ఇంజన్‌ను భారత విమానాలతో అమర్చే ప్రయత్నపు కొనసాగుతున్నట్లు కనపడింది. సాధ్యాసాధ్యాలకు మరో రెండు నెలల సమయం.

సరిహద్దు అవసరాల నిమిత్తం భారత వైమానిక దళం విమానాలు కావాలో అంతకంటే ఎక్కువ ఉండేటి కేంద్ర ప్రభుత్వ మాజీ మంత్రి శ్రీ. సి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన కమిటీ ఒకటి వేశారు.

ఒకయుద్ధవిమానం ప్రస్తుతం నిర్మాణదశలోఉంది. కొన్నేళ్ళలో తయారు కావచ్చు. ఈ విమానాలను దేశంలోనే తయారుచేయడానికి ఈ కమిటీఒక పథకాన్ని రూపొందించగలదని చెప్తున్నారు

జాతీయ సమైక్యాన్ని ప్రబోధించే డాక్యుమెంటరీ చిత్రాలు

న్యూఢిల్లీ, మే 23

భావ సమైక్యత, జాతీయ ఐక్యత ఆదర్శాలను ప్రబోధించే మూడుడాక్యుమెంటరీ చిత్రాలను ఫిల్ము విభాగం ఈ సంవత్సరం తయారు చేసింది.

"ఐక్యత, క్రమశిక్షణ" "భాషా సామ్యం" నీవు ఒంటరిగాలేవు, అన్నవే ఆ మూడు చిత్రాలు.

గడచిన సంవత్సరం ఫిల్ము విభాగం 89 డాక్యుమెంటరీ చిత్రాలను, ప్రత్యేక వార్తా చిత్రాలు ఇరవటిలో కూడా కలిపి 57 వార్తా చిత్రాలను తయారు చేసింది. ఈ డాక్యుమెంటరీ చిత్రాలు కొన్నింటిలో ఈ దేశంలో మహనీయులు జీవితగాథలు వివరించబడినాయి. జాతీయ ఐక్యతను పెంపొందించే వారి దివ్య సందేశాలు వాటిలో పొందుపరచబడినాయి. ఈ దేశంలో సాంప్రదాయ సిద్ధమైన కళలు-వత్తులు, పురాతన కట్టడాలు మొదలైన సాంస్కృతిక అంశాలను ఆధారంచేసుకొని కొన్ని చిత్రాలు తయారు చేయబడినాయి.

జాతీయ అంశాలను ఆధారం చేసుకొని చలన చిత్రాలను తయారుచేసే విషయంలో ప్రైవేట్ నిర్మాతలను కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. జాతీయ ఐక్యత వంటి అంశాలను ఆధారం చేసుకొని ప్రైవేట్ నిర్మాతలు తయారు చేసిన చిత్రాలకు ప్రభుత్వం బహుమతులు కూడా యిస్తుంది. "వహాట్" "సుభాష్‌చంద్రబోస్" అన్న చిత్రాలకు ఈ విధంగానే బహుమతులివ్వబడినాయి

ప్రత్యేక ఆదర్శాలను పాటించేందుకై తయారుచేసే చలనచిత్రాలకు చలనచిత్రాల అర్థిక విషయాల సంఘం అప్పులు కూడా మంజూరు చేస్తుంది.

పారిస్‌లో విద్యార్థుల పోలీసులమధ్య ఘర్షణ

విద్యార్థి నాయకుని బహిష్కరణపట్ల నిరసన ప్రదర్శనల తీవ్రపరిణామం

పారిస్, మే 23 (రాయిటర్)

పారిస్ నగరంలో విద్యార్థులు చెలరేగి నేడు మోటారు కార్లను తగులబెట్టారు, పోలీసులపై రాళ్ళవర్షం కురిపించారు,

పోలీసులు బాష్పవాయు ప్రయోగం నీళ్ళు చిమ్మెగొట్టాలతో విద్యార్థులను ఎదుర్కొన్నారు. విద్యార్థులు గెరిల్లా తరహా దాడులతో దెబ్బతీసి, తప్పించుకుపోయి మరోచోట సమీక్షతం కావడం సాగించారు.

తెల్లవారేపరికి నగరంలోని లూటిన్ వాడను చుట్టుముట్టి పోలీసు బలాలు పరిస్థితిని అదుపులోకి తెచ్చాయి.

హాలెండ్ పర్యటనకై వెళ్ళిన తీవ్రవాద విద్యార్థి నాయకుడు డేనియల్ కాన్ బెండిట్‌ను దేశానికి తిరిగి రాకుండా ప్రభుత్వం బహిష్కరణ ఉత్తర్వుచేయడం పట్ల నిరసనగా పార్లమెంటు ఎగువసభపై విద్యార్థులు నిన్న అర్థరాత్రి తర్వాత రాళ్ళవర్షం కురిపించటంతో ఏ ఘర్షణలు ప్రారంభమైనవి. విద్యార్థులు అలజడుముందు నిరసన ప్రదర్శన జరిపారు.

రానున్న 48 గంటలలో భారీ ఎత్తున ప్రదర్శనలు జరపాలని విద్యార్థి నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. ఇది పెద్ద ఎత్తున దౌర్జన్యకాండకు దారితీయగలదని, దాని పరిణామాలు తీవ్రంగా ఉండగలవని భయాందోళనలు వ్యాపిస్తున్నాయి.

ప్రస్తుతపు అశాంతిని పరిష్కరించడానికి తాను తలపెట్టిన చర్యలను వివరించే నిమిత్తం అధ్యక్షుడు డిగాల్ నేడు మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులు, కార్మికులకు వారి వ్యవహారాలలో ఇతోధికంగా నిర్ణయాధికారం కల్పించే కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టడానికి రివరెండం జరపాలని ఆయన యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఏమైనా అధ్యక్షుడు డిగాల్ అభిప్రాయాలు ఎవరికీ తెలియదు.

గత శుక్రవారంనాడు ప్రారంభమైన సమ్మెలు వెల్లువ ఆర్థిక సామాజిక జీవితాలలోని అన్ని రంగాలకు వ్యాపించింది రవాణా, కమ్యూనికేషన్లు, రేవులు, గనులు, పరిశ్రమలలో పనులు నిలిచిపోయినవి

తీవ్రవాద విద్యార్థి నాయకుడు డేనియల్ కాన్ బెండిట్‌ను దేశంనుండిబహిష్కరించడంద్వారా తీవ్రవాదులను ఏకాకులుగా చేయాలని విద్యార్థులు కార్మికులు లక్ష్యతపై దెబ్బతీయాలనీ ప్రభుత్వం తలపెట్టినట్లు తెలుస్తున్నది.

ఫ్రాన్స్‌లో ప్రవేశానికి విద్యార్థి నాయకుని నిర్ణయం

ఆమ్‌స్టర్‌డామ్-హాలెండ్ విద్యార్థులు నిన్న రాత్రి ఇక్కడ యూనివర్సిటీ ఆవరణను భవనాలను ఆక్రమించుకొన్నారు. ఫ్రెంచి వామపక్ష విద్యార్థి నాయకుడు డేనియల్ కాన్ బెండిట్ ప్రవేశం నిషేధించడంతోనే వారి చర్యకు పూనుకొన్నారు,

వందలాది విద్యార్థులు యూనివర్సిటీ భవనాలను ఆక్రమించుకుని వారిని నిరోధించడానికి పోలీసులు యత్నించలేదు.

"ఆధునిక సామాజిక శాస్త్ర తరగతి" ఏర్పాటుచేసి కాన్ బెండిట్ అధ్యాపక స్థానంలో నిలబడి ప్రసంగించారు.

అంతకుముందు సినిమాహాలులో 1500 విద్యార్థులు సభలో ఆయన ప్రసంగించారు "పాలిటిక్" అనే అరాచకవాద వర్గానికి చెందిన విద్యార్థులు సభలో ఉన్నారు పాలుఅంతటా అరాచకవాదులనల్లజండాలతో అలంకరించారు.

గాలిస్ట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విప్లవ పోరాటం కొనసాగించడానికై ఒకటి రెండు రోజులలో స్వదేశానికితిరిగి వెళ్ళమన్నట్టు కాన్ బెండిట్ (బహిష్కరణ ఉత్తర్వు సంగతి) విన్నతర్వాత ప్రకటించారు.

కాన్ బెండిట్ మొన్నరాత్రి బెర్లిన్‌లోని యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో ప్రసంగించారు.

పెకింగ్‌లో సానుభూతి ప్రదర్శనలు

టోక్యో:-ఫ్రెంచి ప్రజలకు వారి విప్లవపోరాటంలో తమ ఆందోళనలను వ్యక్తంచేస్తూ పెకింగ్‌లోనిన్న 5 లక్షల మంది చైనీయులు పెద్దప్రదర్శనం జరిపారు,

పారిస్ విద్యార్థి, కార్మికుల ఆందోళనం ప్రశంసిస్తూ చైనీస్ వార్తాసంస్థ ప్రసారంచేసింది.

వ్యవసాయ కళాశాల విద్యార్థికి కన్సాస్ స్టేట్ యూనివర్సిటీ అవార్డు

న్యూఢిల్లీ, మే 23 (యుఎన్ఐ)

వ్యవసాయ శాస్త్రాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ఒక విద్యార్థికి కన్సాస్ స్టేట్ యూనివర్సిటీ100వ డాలర్ల స్కాలర్ షిప్ ఇచ్చినట్టు యు.ఎస్.ఐ.ఎస్ తెలిపింది ఈరకం అవార్డులలో ఇదే మొదటిది.

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంవిద్యార్థులకునహాయం చేయడానికి కన్సాస్ స్టేట్ విశ్వవిద్యాలయం వ్యవసాయ రాష్ట్ర విభాగం సభ్యుడు డాక్టర్ జార్జ్ ప్లింగర్ ఈ అవార్డును ఏర్పాటు చేసారు.

ఈ స్కాలర్ షిప్ రాష్ట్రవ్యవసాయ విశ్వవిద్యాలయంలోని బి. యస్. సి. విద్యార్థి శ్రీ పి. లోక్ రెడ్డికి లభించింది.

కార్మిక శాసనాల అమలులో ప్రభుత్వ వైఫల్యం

సి.పి.కె. రావు విమర్శ

కాకినాడ, మే 23 (పి.టి.ఐ)

కాకినాడ సర్వారాయ జవుళి మిల్లు కార్మికసంఘం సర్వసభ్యసమావేశానికి అధ్యక్షత వహించి సందర్భంలో మాట్లాడుతూ, స్వాతంత్ర్యంవచ్చి 20 సంవత్సరాలైనా దేశంలో కార్మికులపరిస్థితుల మెరుగు కాకపోవడం దురదృష్టకరమని పైగా కార్మికుల పరిస్థితిదిగజారిపోవడం ఇంకా శోచనీయమైనవిషయమనిశాసన సభ్యులు శ్రీ సి.పి.కె. రావు అన్నారు, ఉన్నకార్మికశాసనాలనుకూడాప్రభుత్వం అమలు చేయలేకపోయిన్నదని యీ విషయంలో కార్మికశాఖ అసమర్థత రుజువైనదని శ్రీ రావు అన్నారు.

కార్మికుల స్థితిగతులు పెంచి, వారి జీవన ప్రమాణాల స్థాయి పెంచడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు గైకొనకపోయినపక్షంలో కార్మికులే తమహక్కుల రక్షణకోసం పోరుసాగించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

గోపువారిగూడెం అగ్ని బాధితులకు ప్రధాని నిధి సహాయం

హైదరాబాద్ మే 23 (యు.ఎన్.ఐ)

రాష్ట్రంలోని అనావృష్టి ప్రాంతాలలోని ప్రజలకు ఆర్థిక సహాయం చేయడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి 25 వేల రూపాయల చెక్కును పంపారు.

విజయవాడ సమీపంలోని గోపువారిగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో కష్టనష్టాలకులోనైన వారికి గ్రామాలు రుణాల రూపంలో సహాయం చేయడానికై రాష్ట్ర ప్రభుత్వం కూడ 31 వేల రూపాయలను విడుదల చేసింది.

నగరంలో ఎగుమతిదిగుమతుల డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ కార్యాలయంజూబ్లీహిల్స్‌లో స్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 23

హైదరాబాద్‌లో ఎగుమతి, దిగుమతి వ్యవహారాల డిప్యూటీ చీఫ్‌కంట్రోలర్ ఆఫీసును నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినది.

జూబ్లీ 10వ తేదీనుండి జరిగేఎగుమతుల వారోత్సవాల సందర్భంగా ఆ ఆఫీసుకు లాంఛనంగా ప్రారంభోత్సవంజరగగలదని ఆశిస్తున్నట్టు రాష్ట్ర ప్రణాళిక శాఖమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి చెప్పారు.

రాష్ట్రంలో ఈ ఆఫీసును నెలకొల్పడంలో రాష్ట్రానికి చెందిన ఎగుమతి-దిగుమతి వ్యాపారులు మద్రాసు వెళ్ళవలసిన అవసరం ఉండదు.

లింగంపల్లి గ్రామంలో పరిశ్రమలకు విద్యుత్ సరఫరా

హైదరాబాద్ మే 23

హైదరాబాదు పశ్చిమ తాలూకా, లింగంపల్లిలోరూ 1 49.648లక్షల్తోనే "అలూమినియం పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరాకే పథకాన్ని విద్యుచ్ఛక్తిశాఖ చీఫ్ ఇంజనీరు మంజూరు చేశారు.

మరణం

మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లో పేరెన్నికగన్న ఎగ్జిక్యూటివ్ కంట్రాక్టర్లు మరియుసికిందరాబాద్ లోనిసికిందర్ సర్వీస్ అండ్ కంపెనీ, డిస్ట్రిబ్యూషన్ సంస్థయొక్క భాగస్వాములైన శ్రీ ఆలోక్. మల్లప్ప. బసప్ప. యాంనప్ప (సికిందరాబాద్ వల్లి గారు 22-5-68 తేదీన రాయచూర్ లో మరణించారు. ఆమె వయస్సు 72 సంవత్సరాలు, ఆమె ఆత్మకు శాంతి కలుగుగాక.

గొప్పవేలం అమ్మకం

మిలిటరీఫారం, సికిందరాబాద్

దిగువ పేర్కొన్నట్టి మేలురకపు జాతుల పశువులను సికిందరాబాద్, బోయిన్ పల్లి మిలిటరీ ఫారంలో 26-5-68 ఆదివారం ఉ॥ 11-00గంటలకు వేలంలో అమ్మబడును,

ఎ. పాలిచ్చేగేదెలు
బి. ఎండిపోయిన గేదెలు
సి. సంకరజాతి ఆవులు
డి. ఆవుదూడలు, గేదెదూడలు

2. స్థానిక డైరీ మరియు వ్యవసాయ లోక్షేత్రాలవారుతమ పశుసంపద అభివృద్ధి దేనుకొనుటకు పైనపేర్కొన్న వేలం మంచి లాభాన్నిస్తుంది.

3. అభిలాషగల పార్టీలు/వ్యక్తులు సికిందరాబాద్, బోయిన్‌పల్లి మిలిటరీ ఫారంలో వేలం సమయానికి హాజరయి యీ పదవశాలాన్ని వినియోగించుకొనవలసినదిగా కోరుచున్నాము.

ఆఫీసర్ ఇన్‌చార్జి
మిలిటరీఫారం, సికిందరాబాద్
(ఆర్. కె. గోయెల్)

మెయింటెనెన్స్ ఫిట్టర్స్
యూనియన్ కార్బయిడ్
ఇండియా లిమిటెడ్
డివిజన్

నేషనల్ కార్బన్ కంపెనీ

ఎనిమిదవ తరగతితో ఉత్తీర్ణులై ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థలోమెయింటెనెన్స్ విభాగంలో 8 నుండి 12 సంవత్సరాల అనుభవం పొందిన, నిపుణులైన ఫిట్టర్ల నుండి దరఖాస్తులు కోరుచున్నారు. పరిగణనపొందిన సంస్థనుండి ఐ. టి. ఐ. మరియు బ్లూప్రింట్ రీడింగ్ పరీక్ష పాసయినవారికి ప్రాముఖ్యంగలదు. అభ్యర్థులు ప్రివెంటివ్ మెయింటెనెన్స్ అనుభవం. రనింగ్ పావు మెయింటెనెన్స్, అన్నివిధములైన నోతి పనిముట్లు వేగవంతమైన పరిశ్రమలలో పనిచేయగల సామర్థ్యం గలిగి వుండవలెను. వయఃపరిమితి 35 సంవత్సరాలు మొత్తం వేతనముల నిర్ణయించుటలో, విద్య. అనుభవం. నిపుణతలకు ప్రాధాన్యత యివ్వబడును, ఉద్యోగంలో నియమించు అభ్యర్థులకు చట్టప్రకారం ఇ. ఎస్. ఐ. ప్రావిడెంట్ ఫండ్, కంపెనీ యొక్క గ్రాటుయిటి, బోనస్ మొదలగు సౌకర్యాలు గలవు.

విద్యాయోగ్యతలు, వయస్సు, చేసిన పని స్వభావం, జీవనం మొదలగు వివరాలు పేర్కొని దరఖాస్తులు పర్సనల్ మేనేజర్, నేషనల్ కార్బన్ కంపెనీ, యూనియన్ కార్బయిడ్ ఇండియా లిమిటెడ్ డివిజన్, ఇండస్ట్రియల్ ఏరియా మౌలాలి, హైదరాబాద్-17కు 31-5-1968 లోపు అందజేయవలెను.

దరఖాస్తుల కవర్‌పై "మెయింటెనెన్స్ ఫిట్టర్స్" అని పేర్కొనవలెను,

---

దక్షిణ మధ్య రైల్వే

పత్రికా ప్రకటన

విజయవాడపై పు మరియు ఆవలి ఇతర ప్రదేశాలకు వేసవిలో ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా 1968 మే 25 వ తేదీ, జూన్ ఒకటవ తేదీ జూన్ 5వ తేదీ లలో సికింద్రాబాద్ నుండి మద్రాసు సెంట్రల్ స్టేషన్‌కు ఒకటి, మూడవ తరగతి వసతితో కూడిన స్పెషల్ ట్రైయిన్లు నడుపబడును. మద్రాసు సెంట్రల్ నుండి 1968 మే 27, జూన్ 3, జూన్ 7వ తేదీలలో సికింద్రాబాద్‌కు తిరుగు ప్రయాణపు స్పెషల్ ట్రైయిన్లు నడుపబడును. ఈ స్పెషల్ ట్రైయిన్లు దారిలో కాజీపేట, వరంగల్, డోర్నకల్, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, విట్రగుంట, నెల్లూరు, గూడూరు స్టేషన్లలో మాత్రమే ఆగును. స్పెషల్ ట్రైయిన్ల రాకపోకల వేళలను ఈ దిగువ పేర్కొనడమైనది.

ఎగువనుండి దిగువకు చదువుడు		దిగువనుండి ఎగువకు చదువుడు
16-20 బు॥	సికింద్రాబాద్	చే॥ 11-55
19-00 చే॥	కాజీపేట	బు॥ 8-40
19-20 బు॥		చే॥ 8-20
19-35 చే॥	వరంగల్	బు॥ 8-02
19-37 బు॥		చే॥ 7-52
21-08 చే॥	డోర్నకల్	బు॥ 6-20
21-18 బు॥		చే॥ 6-10
1-20 శే॥	విజయవాడ	బు॥ 3-00
1-40 బు॥		శే॥ 2-40
2-20 చే॥	తెనాలి	బు॥ 1-45
2-40 బు॥		చే॥ 0-57
4-15 చే॥	చిన్నగంజాం	బు॥ 23-22
4-26 బు॥		చే॥ 23-22
4-57 చే॥	ఒంగోలు	బు॥ 22-53
5-02 బు॥		చే॥ 22-48
6-49 చే॥	విట్రగుంట	బు॥ 21-27
7-01 బు॥		చే॥ 21-15
7-50 చే॥	నెల్లూరు	బు॥ 20-37
7-52 బు॥		చే॥ 20-35
8-50 చే॥	గూడూరు	బు॥ 20-00
9-05 బు॥		చే॥ 19-40
12-30 చే॥	మద్రాసు సెంట్రల్	బు॥ 16-30

ఈ ట్రైయిన్లలో ప్రయాణము చేయుటకు మెయిల్, ఎక్స్‌ప్రెస్ ట్రైయిన్లలోరి వసూలుచేయబడును మొదటి తరగతి టికెట్లను, మూడవ తరగతి సీట్లు, పరిమితమైన మూడంచెల స్లీపర్ టికెట్లను ప్రస్తుతము అమలులోఉన్న నిబంధనల ననుసరించి సికింద్రాబాద్‌లో రిజర్వు చేసుకొనవచ్చును

తగినంతమంది ప్రయాణీకులు ఉంటేనే స్పెషల్ ట్రైయిన్ బయలుదేరును. ప్రయాణీకుల సంఖ్య తగినంత లేనట్లయితే స్వల్ప వ్యవధిలో స్పెషల్ ట్రైయిన్ రద్దు చేయబడును

ఇతర వివరాలను సికింద్రాబాద్ స్టేషన్ సూపరింటెండెంట్‌ను లేదా ఆయా స్టేషన్ మాస్టర్లను అడిగి తెలుసుకొనవచ్చును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్,
సికింద్రాబాద్

పి. యు. 1 [illegible]

పాకిస్తాన్ కంటే భారత వైమానిక దళం శక్తి అనేకరెట్లు అభివృద్ధి

(పై వార్త)

చోరీ నేరాలలో ఇద్దరు నిందితులపై 11 ఛార్జిషీట్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 28

దొంగతనం చేసారన్న ఆరోపణలతో యాదగిరి, ఆళయ్య అనే ఇద్దరు వ్యక్తులపై క్రైమ్‌బ్రాంచి పోలీసులు నాలుగవ నగర మేజిస్ట్రేటు, ఐదవ నగర మేజిస్ట్రేటు కోర్టులలో నేడుపదకొండు ఛార్జిషీట్లు దాఖలు చేసారు.

నిందితులు హిమాయత్ నగర్, విద్యానగర్, సుమీరాబాద్ ప్రాంతాలలో దొంగతనం చేసినట్టుఛార్జిషీట్లలో తెలియజేశారు.

ఆ దోపిడీలలో ట్రాన్సిస్టర్లు, వాచీలను అపహరించారనీ, దొంగసొత్తులో చాలాభాగం నిందితులవద్ద లభించినదని పోలీసులు చెప్పారు. నిందితులు కొత్త పద్ధతిని అవలంబించి దెదురుగుడ ఇళ్ళతో కిటికీలను డా వసువులను కాజేసినట్టు పోలీసులు పేర్కొన్నారు.

INDIAN INSTITUTE OF TECHNOLOGY
DELHI
ADMISSION NOTICE FOR POST-GRADUATE COURSES

Advertisement No. 8/68

Applications are invited for admission to the following courses in the Faculty of Engineering/Science commencing from 29th July, 1968. Minimum qualifications for admission are as mentioned below against each course.

The Institute is one of the Institutes of National importance established under an Act of Parliament with powers to hold its own examinations and award its own degrees. It has well-equipped laboratories and workshops, a computer centre and a good library, with suitable facilities for advanced teaching and research. The Institute is located on a modern campus where good hostel accommodation is also available. The facilities are being progressively expanded in collaboration with the United Kingdom.

FACULTY OF ENGINEERING

A. Electrical Engineering Department. (1) *Two-year M Tech. in Electrical Communications/Electronics* (2) *One-year Post-graduate Diploma course in Electrical Communications/Electronics*. First class Bachelor's degree in Electrical Communications or Electrical Engineering with Electronics as a special subject. Desirable: Some industrial experience. Candidates with first

విజయవాడ ఆస్పత్రికి ఎయిర్ కండిషన్డ్ ఆపరేషన్ థియేటర్

త్వరలో ఏర్పాటుకానున్నట్టు రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ ప్రకటన

విజయవాడ, మే 23 (పి. టి. ఐ)

విజయవాడలోని గవర్నమెంటు ఆస్పత్రికి రెండు మహాలలో ఎయిర్ కండిషన్ ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు అవుతుందని రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టరు డాక్టర్ బి. భూపతి రావు నేడు ఇక్కడ విలేకరులకు తెలియచేశారు.

గోపువారి గూడెం లో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదం లో మంటలవల్ల గాయపడిన పెక్కుమందిని చికిత్స నిమిత్తం ఇక్కడి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

ఇక్కడి ఆస్పత్రికి అంబులెన్సును ఏర్పాటుచేసే విషయాన్నికూడా పరిశీలించడమవుతుందని ఆయన అన్నారు. డాక్టర్ భూపతి రావు నేడు ఇక్కడి ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి ఇటీవల అగ్నిప్రమాదం లో గాయపడిన వారికి ఆస్పత్రిలో చికిత్స సౌకర్యాలు కల్పించడంలో అత్యంత శ్రద్ధతో కృషిచేసిన ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టరి కె. యత్. రెడ్డిని ఆయన సత్కరించినట్లు తెలియచేశారు.

వారిలో 22 మంది ఇంకా చికిత్స పొందుతున్నారనీ, వారుక్షేమంగా కోలుకొంటున్నారనీ, డాక్టరు రావు చెప్పారు

వైద్యశాఖ డైరెక్టరు డాక్టరు బి. భూపతి రావు విజయవాడ గవర్నమెంటు ఆస్పత్రి అధికారులతోను మున్సిపల్ అధికారులతోను, పట్టణపుర కాంపందర్భంలో ఇక్కడికివచ్చే యాత్రికులకు ఆరోగ్యవైద్య సౌకర్యాలు కల్పించడానికి గల అవకాశాలను చర్యలను గురించి చర్చించారు.

భారత సందర్శనలో పాల్గొనే యూనివర్శిటీ విద్యార్థులకు సూచనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 23

ఉస్మానియా యూనివర్శిటీ స్వర్ణోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భారత పర్యటనలో పాల్గొనదలచిన దరఖాస్తులు పెట్టుకున్న విద్యార్థులు యువజన సంక్షేమ వివరాల అధికారితో సంప్రతించవలసినదిగా యూనివర్శిటీ విద్యార్థి సంఘం జారీ చేసిన ప్రకటన తెలుపుతున్నది. పర్యటనకు ఎంపిక చేసిన విద్యార్థుల జాబితా ఆ అధికారి వద్ద కలదని ఆ ప్రకటనలో చెప్పారు.

పర్యటనలో పాల్గొనడానికి ఎంపికైన విద్యార్థులు మిగిలిన 15% రూపాయలను ఈనెల 26వ తేదీలోగా బ్యాంకులో జమకట్టి, చలాన్ను 27వ తేదీ సాయంత్రానికల్లా యువజన సంక్షేమ వివరాల అధికారికి అందజేయాలని ఆ ప్రకటనలో కోరారు.

'ఎస్. ఎస్. పి. కేంద్ర నాయకత్వం చవాన్ పంచమాంగ దళం'

కేరళ మంత్రి కురుప్ ఆరోపణ

త్రివేంద్రం, మే 23 (యు.ఎన్ ఐ)

సోషలిస్టు పార్టీ, ఉత్తరప్రదేశ్, బీహార్ లలోనేగాక మధ్యప్రదేశ్ లో కూడా ఐక్యసంఘటన ప్రభుత్వాలను పెన్నుపోటు పొడవడానికి శ్రీ మధులిమయే, ఎస్. ఎస్. పి. కేంద్ర నాయకులు కుట్ర కారనీ, వారు శ్రీ చవాన్ "పంచమాంగ దళం"గా వ్యవహరిస్తున్నారని కేరళ ఎస్ ఎస్. పి. నాయకుడు, సీటిపారుదలశాఖ మంత్రి శ్రీ పి ఆర్. కురుప్ నేడు ఆరోపించారు

త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో "విలేకరులతో గోష్ఠి" కార్యక్రమంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, వివిధ రాష్ట్రాలలోని ఎస్ ఎస్. పి. నాయకులు కేంద్రపార్టీ నేతల తాలకు, నిధుల తాలకు పూర్తిగా విరుద్ధాభిప్రాయాలు ప్రకటిస్తూండడంవల్ల జాతీయ కార్యవర్గం దాదాపుగా అనిశ్చయస్థితిలో పడినదని శ్రీ కురుప్ అన్నారు.

ఐక్య సోషలిస్టు ఉద్యమం నిర్మాణానికి నిలుగా దేశంలోని "సోషలిస్టు శక్తు"లన్నిటినీ ఏకంచేయడానికి కేరళ ఎస్. ఎస్. పి. కృషి చేస్తుందని, ఈ ఉద్యమంలో పి. ఎస్ పి, ఆర్ ఎస్. పి తదితర సోషలిస్టు శక్తులన్నీ చేరవచ్చునని ఆయన చెప్పారు.

అరిగె రామస్వామికి అస్వస్థత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 23

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ అరిగె రామస్వామిని నేటి మధ్యాహ్నం గాంధి ఆసుపత్రిలో చేర్చించారు అయనదగ్గు, జ్వరంతో బాధపడుతున్నారు.

కమ్యూనిస్టు, పి.ఎస్.పి. మధ్యసాన్నిహిత్యం పెంపొందే అవకాశం

మౌలిక విధానాలను మార్చుకొనే విషయమై ప్రజాసోషలిస్టు పార్టీ పరిశీలన

న్యూఢిల్లీ, మే 23 (పి టి ఐ)

ప్రజా సోషలిస్టుపార్టీని, కమ్యూనిస్టు పార్టీని మరింత సన్నిహితం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

ప్రజా సోషలిస్టుపార్టీ విధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్ భాసీన్ తో పై విషయాన్ని సూచనగా తెలియచేశారు.

జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు త్వరిత గతిని మారుతున్న దృష్ట్యా పార్టీ మౌలిక విధానాలలోనికి కొన్ని మార్పులు అవసరమౌతాయా అనే విషయమై చర్చించవలసినదిగా త్వరలోనే జరగనున్న జాతీయ కార్యవర్గాన్ని కోరమన్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం పత్రికా టిప్పణిలో పి. ఎస్. పి కమ్యూనిస్టుపార్టీల మధ్య సహకారంపై రామ్మనోహర్ లోహియా మరణాలలో విడించిన నిర్ణయాన్ని తీసివేయమని ఇప్పుడు జాతీయ కార్యవర్గాన్ని కోరనున్నట్లు శ్రీ భాసీన్ వివరించారు

"ప్రజాస్వామ్య వ్యతిరేక జాతి వ్యతిరేక సోషలిస్టు వ్యతిరేక" శక్తులతో పొత్తు కలవరాదని రామ్మనోహర్ లోహియా పి ఎస్.పి. నిర్మాణించడం జరిగింది. ఇండియాలో ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులంటే మితవాద కమ్యూనిస్టు పార్టీ జాతి వ్యతిరేక శక్తి అనే అతివాద (మార్క్సిస్టు) కమ్యూనిస్టుపార్టీ సోషలిస్టు వ్యతిరేక శక్తిఅంటే స్వతంత్ర పార్టీ.

ప్రస్తుత పరిస్థితులలో గుడ్డిగా కాంగ్రెసు వాదాన్నిగానీ, కమ్యూనిజాన్నిగాని వ్యతిరేకించడంవల్ల ఉపయోగం ఉండదని శ్రీ భాసీన్ అన్నారు

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో వస్తున్న మార్పుల దృష్ట్యా కమ్యూనిస్టుల ప్రజాస్వామ్య వ్యతిరేక విధానం మారగలదని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు. భారత కమ్యూనిస్టు పార్టీ కూడా ఇట్టి మార్పును చూపే రాగలదని ఆశిస్తున్నామనీ ఆ దిశగా ఇతర సహకారవకాశాలను కూడా కల్పించగలదని ఆశిస్తున్నామని శ్రీ భాసీన్ అన్నారు.

పాక్ డిఫెన్సన్‌లోని భారత జాతీయుని విడుదలకై చర్చలు

న్యూఢిల్లీ మే 23 (పిటిఐ)

పాకిస్థాన్ లో డిఫెన్సులో ఉన్న భారత జాతీయుడు శ్రీ తర్లోక్ చంద్ర విడుదల సమస్యపై పాకిస్థాన్ ప్రభుత్వంతో చర్చించవలసినదిగా ఇస్లామాబాద్ లోని భారత హైకమిషనర్ ను ప్రభుత్వం ఆదేశించింది.

శ్రీ తర్లోక్ చంద్రను భారతదేశ లో నిర్బంధ లో ఉన్న ఇద్దరుపాక్ జాతీయులలో ఒకరితో పరస్పరం మార్చిడి చేసుకోవాలని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రతిపాదించినది.

పాకిస్థాన్ ప్రతిపాదించిన ఇద్దరు వ్యక్తులలో ఒక వ్యక్తిని 1964 లోనే విడుదల చేసారని రెండవ వ్యక్తిని 1969 వరకు విడుదల చేయడం వీలు కాదని ఢిల్లీలోని పాక్ హైకమిషనర్ కు నేడు విదేశాంగశాఖ స్పష్టం చేసినది.

శ్రీ తర్లోక్ చంద్రను ఇంకా జాప్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలనికూడా పాక్ ప్రభుత్వాన్నికి హెచ్చరిక చేసారు

మచిలీపట్టణంలో బ్రిడ్జిఛాంపియన్స్ షిప్ టోర్నమెంట్లు

మచిలీపట్టణం, మే 23 (పిటిఐ)

ఆంధ్రా బ్రిడ్జి అసోసియేషన్ ఆధ్వర్యాన ఈనెల 23వ తేదీ నుండి 29వ తేదివరకు ఇక్కడ టౌన్ హాలులో 'ఆంధ్రా స్టేట్ బ్రిడ్జి ఛాంపియన్ షిప్ టోర్నమెంట్లు జరుగుతాయి.

ఈ నెల 27 నుండి ఫ్రీప్రెస్ జర్నల్ ప్రచురణ

బొంబాయి మే 23

ఫ్రీ ప్రెస్ గ్రూపు వార్తా పత్రికలు యీ నెల 27వ తేదీ నుండి తిరిగి ప్రచురింపబడగలవని పత్రికల యాజమాన్య వర్గం నేడు ప్రకటించినది ఈ గ్రూపు పత్రికల నిల్పుదల యీ నెల 18వ తేదీ నుండి సమ్మె చేస్తున్నది.

చౌకఇళ్లు మన్నిక తక్కువని మద్రాస్ మంత్రి ప్రకటన

మదురై, మే 23 (యు. ఎన్. ఐ)

శ్రీ సి.ఎన్ నాయుడు నిర్మిస్తున్న చౌక ఇళ్ళు దీర్ఘకాల మనేవి కావని మద్రాస్ న్యాయశాఖ మంత్రి శ్రీ మాధవనాయర్ అన్నారు. విజాతిరేణువులు మాత్రమేకాక ఈ ఇళ్ళు గృహనిర్మాణ సామగ్రి కాళ్ళతో పరిష్కారం కాలేదని ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

హైదరాబాద్‌లో 108 డిగ్రీల ఉష్ణోగ్రత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 23

హైదరాబాద్ నగరంలో నేడు ఉష్ణోగ్రత ఈ వేసవికాలంలోకెల్లా అత్యున్నత స్థాయికి అనగా 108 డిగ్రీలకు చేరుకున్నది. ఉష్ణోగ్రతలన్నిటే సూచన ఇస్తున్నట్లు బేగంపేట వాతావరణ పరిశోధనా కేంద్రం వారు అంటున్నారు. నేటి కనిష్ట ఉష్ణోగ్రత 26 డిగ్రీల సెంటిగ్రేడు లేక 77 డిగ్రీల ఫారన్‌హీటు.

20 ఏండ్ల క్రితమే అమర్చుకున్నా ఈ ఏఇఐ పంపింగ్ సెట్టు.... ఇంకా అద్భుతంగా పనిచేస్తోంది!



మిత్రులారా నా మాట నమ్మండి. ఒక్క అణా విడిభాగాన్ని కూడా మార్చుకోలేదు! కారణం తెలుసా? ఏఇఐ మోనోబ్లాక్ పంపింగ్ సెట్టు, మార్కెట్‌లోవున్న వాటిలోకల్లా చాలా దృఢమైనవి.... పరిగ్గావుండా లేదా (ఎలైన్‌మెంట్) అనే సమస్యే వుండదు.... ఇంపెల్లరు షాఫ్ట్ బ్రాన్జ్‌తో చేసినవి. తుప్పుపట్టవు. అంతేకాదు, తోడించి వాడే నంపుల్లా ఏఇఐ మోనోబ్లాక్ పంపింగ్ సెట్లు ఇబ్బందిపెట్టక బాగా పనిచేస్తాయి. దేశంలోని ఇతర పంపింగ్ సెట్ల పైభాగాలేవున్నా ఎక్కువ నీటిని వరకబారేస్తాయి!

AEI

ఏ ఇబ్బంది లేకుండా బాగా పనిచేసే ఏఇఐ మోనోబ్లాక్ పంపులన్నవ్వుడు కొనుక్కోండంటా. ఇబ్బందుల్లేకుండా 3, 5 మరియు 7.5 హెచ్.పి సైజుల్లో అందుబాటులో

ఎసోసియేటెడ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
13, రాజేంద్రనాథ్ ముఖర్జీ రోడ్, కలకత్తా-1
శాఖ ఆఫీసులు: బెంగుళూరు, బొంబాయి, కోయంబత్తూర్, హైదరాబాద్, ఇందూర్, కాన్పూర్, మదురాయి, నాగపూరు, న్యూ ఢిల్లీ

ఏఇఐ రేటెడ్ 80 స్టార్లర్లు, ఏఇఐ పంపింగ్ సెట్లతో మిక్కిలి శ్రేష్ఠమైనవి.

తిరుపతిలో యాత్రికుల సౌకర్యాల కోసం నూతన పథకం

తిరుపతి, మే 23 (పి టి ఐ)

తిరుమల తిరుపతి దేవస్థానంలో లక్షలాది మంది యాత్రికులకు సర్వసౌకర్యాలు సమకూర్చడానికి ఒక పథకాన్ని రూపొందిస్తున్నారు.

తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది

కేంద్రస్థలంలో ఒక ప్రధాన విచారణ కేంద్రం, ప్రతి శాఖలోను పర్యేక్షణ విచారణ కేంద్రాలు ఏర్పాటుచేయడం ఈ పథకంలో భాగం కేటరింగు ఏర్పాట్లు అర్బన్ మొదలైన వాటి టెండర్లు అమ్మకం పారిశుద్ధ్యపు ఏర్పాటుకూడా ఇందులోభాగం

దేశ మంతటినుండి ప్రతి రోజూ సుమారు 25 వేల నుండి 30 వేల మంది వంకు యాత్రికులు వస్తుంటారు

ప్రైవేటు రంగంలో దేవస్థాన నిధులను ఇతర అవసరాలకోసం వినియోగించరాదని ఈ సమావేశంలో బోర్డు నిర్ణయించింది.

కోకోరాజారులో పరిస్థితి అదుపుకై కట్టుదిట్టమైన చర్యలు

విల్లూపురం, మే 23 (పిటిఐ)

తూటాలు పరిహారు పొందుతున్న గోల్ పాడా తాలూకాలోని కోకోరాజార్ పట్టణంలో నేడు రెండవ రోజుకూడా ఉద్రిక్తవాతావరణం ఉండటంవల్ల పోలీసుల గస్తీని పటిష్టం చేశారు

ఈ పట్టణంలో పోలీసులకు పరిశుభ్రుల గుంపులకుమధ్య సంఘర్షణలు జరిగిన పలిగా నిన్నసాయంత్రం పోలీసులు బాల్పులు జరిపారు, బుల్లెట్ గాయాలు తగిలి 18మంది అసుపత్రిలో చేర్చారు వారిలో ఇద్దరినిపరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తున్నది

పరిస్థితిని అదుపుచేయడానికి స్థానిక అధికారులు అవసరమైన చర్యలన్నీ గైకొన్నారని పేటిఐదయ జిల్లాకలెక్టరు అధికారిక గా అందిన సమాచారం తెలుపుతున్నది

సాయంత్రం 5 గంటలకు విధించిన అరవై గంటల కర్ఫ్యూ నేటి సాయంత్రం మూడు గంటలకు అంటే మధ్యాహ్నం 12 గంటలకు కర్ఫ్యూ సడలించారు. కర్ఫ్యూ విధించినప్పటి నుండి నేటి ఉదయం తొమ్మిది గంటల వరకు ఎట్టి సంఘటనా జరగలేదని తెలుస్తున్నది ఉద్రిక్తత కొనసాగడం దృష్ట్యా కర్ఫ్యూ మరో 24 గంటల వరకు పొడిగించారు. కర్ఫ్యూ ఉల్లంఘించినందుకు నేడు 60 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు.

నిన్న అరెస్టుచేసిన 718 మందిలోనూ 600మందిని వదిలివేయడానికి సుమారు 40 మైళ్ళదూరం లో ఒకచోట వదలిపెట్టామని పోలీసులు చెప్పారు

కోకోరాజార్ రిజర్వునిధులో ఒకవర్గం సభ్యులు పారామెటుకు జరిగిన ఉపన్నికను గిరిజనులు బహిష్కరించగా జరిగిన ఘర్షణల కారణంగా వారిలో 700 మందిని నిర్బంధించారు ఈ ఎన్నిక అధికారపక్షం జరిగినది కొత్త పోలింగ్ కేంద్రాలలో వోటింగ్ జరగవలెను.

అధికారపక్షం అరెస్టుచేసిన వారిని విడుదలచేయాలని కోరుతూ గుంపులు గుంపులుగా 144వ సెక్షన్ క్రింద అమలులోనున్న నిషేధాజ్ఞలను లెక్కచేయక నిన్న కర్రలు రాళ్ళతో ఘర్షణకు దిగడంతో హింసాకాండ చెలరేగినది

ప్రత్యేక పుత్రకు ఉత్తరంగా ఉన్న ఆస్పాలోయలోని జిల్లాలో గిరిజనులు అల్పసంఖ్యాకులోనున్న ప్రాంతాలకు స్వతంత్ర పరిపాలన కోసం జరుగుతున్న ఆందోళనలో భాగంగా గిరిజనుల మండలి ఈ ఉపన్నికను బహిష్కరించినది

రక్తచందనం చెక్క దొంగ రవాణా అరికట్టడానికి చర్యలు

మంత్రి నారాయణరెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 23

ఎర్రటి రక్తచందనం చెక్క దొంగ రవాణాను అరికట్టడంలో రాష్ట్ర పోలీసు శాఖ రాత్రి పగలు పరిపాలన, మద్రాసు పర్యటనం సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అర్థించినది.

సుమారు టన్ను 11,555/- రూపాయల విలువ చేసే యీ రక్త చందనం చెక్క ఆంధ్రప్రదేశ్ లో ప్రధానంగా కడప నెల్లూరు జిల్లాలు అడవులలో మాత్రమే పెరుగుతుంది. చిత్తూరు నెల్లూరు జిల్లాలలో కూడా కొద్దిగా పెరుగుతుంది

గడచిన రెండున్నర సంవత్సరాల లోను వాణ్యాత గల సుమారు 70 టన్నుల చందనం చెక్క ఎగుమతిచేసారు ఆంధ్రప్రదేశ్ నుండి అరికిన యీ ఎగుమతుల ద్వారా దేశానికి 17,505రూపాయలు 191(6 డాలర్ల విదేశీ మారకం లభించినది రక్తచందనం దిగుమతి చేసుకునే దేశాలలో ప్రధానమైనది జపాన్ ఎగుమతి అంతా ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారానే జరుగుతున్నది.

రక్తచందనం చెక్క ప్రదేశంలో మరెక్కడా దొరకకపోవడం వల్ల అధిక ధరవల్ల దాని కిక్కడ కొరత ఏర్పడుతున్నది కిలో 6 వేల వరకు ఉన్నది దీనితో గరవాణారోజురోజుకూ పెరిగిపోతున్నది. టోక్యోలో ఉన్న దొంగ వ్యాపారస్థుల ముఠా మద్రాస్ లోని తమ ఏజెంట్ల ద్వారా తమ దొంగరవాణా వ్యాపారం సాగిస్తున్నారు. మద్రాస్-రాయచూర్ మధ్య చిన్నపడ్డ స్థేషన్ ద్వారా యీ దొంగరవాణా జరుగుతున్నది.

ఉన్నత కుటుంబాలకు చెందిన స్త్రీలు కూడా యీ దొంగరవాణాకుపాల్పడుతున్నారని ప్రణాళిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి చెప్పారు.

రైల్వే అధికారులు, మద్రాస్ అటవీశాఖ సహకార సంపూర్ణంగా లభించకపోవడంవల్ల అటవీశాఖకు గల్గిన దొంగరవాణా నిరోధక చర్యలు గట్టిగా అమలుచేయడం సాధ్యపడలేదని కూడా మంత్రి చెప్పారు

కొన్ని ప్రాంతాలలో రైల్వేస్టేషన్లందు కూడా యీ దొంగరవాణా కార్యకలాపాలతో సంబంధం వున్నది మద్రాస్ రాయచూర్ ప్యాసింజర్ ట్రైను లో 718 రక్తచందనం దుంగలను అధికారులు జప్తు చేసారు నిజాంధనలను అతిక్రమించి గంగయ్యపల్లె స్టేషన్ లో అర్ధరాత్రి పూట అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ రైలులో ఎక్కించారు. ఈ సంవత్సరం ఆరు రైలుకు చెందిన జనవరి నుండి 13 దూలాలను అధికారులు పట్టుకున్నారు. కోడూరు స్టేషన్ లో 4 దూలాలు పట్టుబడ్డాయి

ఆంధ్రప్రదేశ్ నుండి సాలుకు 160 టన్నుల రక్తచందనం చెక్క ఎగుమతి చేయవచ్చునని మంత్రి అన్నారు.

యాకూత్‌పూరాలో ఇద్దరికి కత్తిపోట్లు

హైదరాబాద్, మే 23

నిన్న రాత్రి యాకూత్‌పూరా బ్రాహ్మణవాడీలో రెండువేరాల మధ్య జరిగిన కొట్లాటలో ఇద్దరు వ్యక్తులు శ్రీయుతులు రాజారాం, నర్సింగరావు అను కత్తిపోట్లు తగిలాయి వీరిరువురినీ ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు

రాయదుర్గ్ జోనుపోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ అంజాదీరావు పోలీసు రక్షణ శాఖలలో పనిచేస్తున్న శ్రీ రాతి విజయముహమ్మద్ ముఖీదుద్దీన్ ను నేడు అరెస్టు చేశారు.

యాకూత్‌పూరాలో నిన్న నేడు దుకాణాలు మూసివేశారు. నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ అధ్యక్షతన శ్రీ దత్తాత్రేయ అధ్యక్షుడు శ్రీ నరేంద్ర శ్రీ యాకూత్‌పూరా పరిస్థితి విచారించనున్నారు. పత్రికా ప్రముఖులు కొందరు ముఖ్యమంత్రిని, మంత్రి గురుమూర్తిని కలుసుకొన్నారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూస్తామని వారు హామీ ఇచ్చినట్టు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

కృష్ణవేణి ఇంకును గురించి

ఇండియా వైస్‌ప్రెసిడెంట్ వి. వి. గిరి గారి ప్రశంస

"నేను కృష్ణవేణి ఇంకును 80 సంవత్సరములుగా వాడుచున్నాను. దాని నాణ్యత నాకు నచ్చినది. ఈ పరిశ్రమకు అన్ని విధాల జయము ఆశించుచున్నాను."

(సం) వి. వి. గిరి.

(Swastik)

"జాతి జీవితంలో రైల్వేలు"

దక్షిణ మధ్య రైల్వే వారిచే

హైదరాబాద్, సైఫాబాద్, కళాభవన్‌లో

1968 మే 25, 26 తేదీలు

ఉదయం: 10-00 నుండి 1-00 గంట

సాయంత్రం: 4-00 నుండి 8-00 గంటల మధ్యన

ఛాయాచిత్రాల ప్రదర్శనం నిర్వహించబడును

ప్రవేశం స్వాగతం

SEEDS, FERTILIZERS, TRACTORS, FARM IMPLEMENTS,



SISTA'S-CB 39

కనరా బ్యాంక్ మంచి పంటలకు విత్తనములను నాటుతోంది

మంచి విత్తనములు, ఎరువులు, పంపుసెట్లు, ట్రాక్టర్లు, తోట పరికరములు మరియు పశువులు మొదలైన ఆధునికమైన వస్తువులను ఉపయోగించే పద్ధతులతో విస్తారమైన పంటలు పండుతాయి.

జాతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయము యొక్క ఘనమైన పాత్రను గుర్తించిన కనరా బ్యాంకు వ్యవసాయదారుల వివిధ అవసరములకు తగినట్లు ఆర్థిక సహాయము చేయుటకు స్కీములను ప్రారంభించింది. ఈ మంచి పంటలకు కనరా బ్యాంకు అప్పుడే ఆశ అనే విత్తనములను నాటింది.

కనరా బ్యాంక్ లిమిటెడ్
(స్థాపితము: 1906)
రిజిస్టర్డ్ ఆఫీస్ - సైబహౌస్ హిల్, మంగుళూరు
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 112, జయచామరాజేంద్ర రోడ్, బెంగుళూరు

ఆస్తులు 141 కోట్లకు మించినవి — 245 పైగా బ్రాంచీలు — ప్రపంచమంతటా కరెస్పాండెంట్లు కలరు

నేడే చూడండి



సెలెక్టు-బోలారం
రోజూ 3 ఆటలు:
2.00, 6.00, 9.30
శశిమహల్-రాయచూర్
భారత్-మహబూబ్‌నగర్
సీతారామ్-ఇల్లందు
— వాణిరిలీజ్

రీగల్-పైరంతాబాద్
హైదరాబాద్
రోజూ 3 ఆటలు; 3-30, 6-30, 9-30
-దివ్యదత్త రిలీజ్

20వ సంయుక్త వారం

బసంత్ రామా
హైదరాబాద్ కొత్తగూడెం
రోజూ 3 ఆటలు: 3-00, 6-00, 9-30
నాజ్-కామారెడ్డి

అబ్దుల్ గఫార్ ఖాన్ 78వ జన్మదినం

స్వాతంత్ర్య సమరయోధునికి బోంబాయిసభలో జోహార్లు

బొంబాయి, మే 23 (పిటిఐ)

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ జన్మదినోత్సవ సంఘం ఆధ్వర్యాన నేడిక్కడ జరిగిన బహిరంగసభలో వక్తలు పరిపూర్ణ గాంధేయుడు తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేసారు.

నేడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ 78వ జన్మదినం. భారత స్వాతంత్ర్య సమరంలో ఆయన నిర్వహించిన ప్రముఖ పాత్రను కొనియాడుతూ ప్రసంగించిన వారిలో ఎస్.ఎస్.పి. అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి, ఖాదీ కమిషన్ అధ్యక్షుడు శ్రీ యు ఎన్. దేబర్, పార్టీ మెంటు సభ్యులు శ్రీ కమలనాయక్, బజాజ్, శ్రీ బాకర్ అలీమీర్జా, శ్రీ డి. కె. కుంటే, బొంబాయి నగర మేయర్ డాక్టర్ కులకర్ణి ఉన్నారు.

భారత దేశానికి రావలసినదిగా ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ను జన్మదినోత్సవ సంఘం ఆహ్వానించనున్నదని శ్రీ ఎస్. ఎం. జోషి ప్రకటించారు.

టి.వో.లి
నేడే చూడండి

JOHN WAYNE KIRK DOUGLAS
"THE WAR WAGON"
TECHNICOLOR® PANAVISION®

కీర్తి కిరీటాలు డాక్టర్ మాట్టిన్ లూథర్ కింగ్ చే నడుపబడిన చారిత్రాత్మకమైన పౌరహక్కుల "డిమార్చి" మూడు రీళ్ళ చిత్రం కూడా ప్రదర్శించబడుతున్నది
యు ఎస్ ఐ ఎస్ గౌరవార్థం
నేడే మధ్యాహ్నం 3-30కు
మ్యాట్నీ

అంజలి
రోజూ ఉదయం 10 30 కు
ప్రతిజ్ఞా పాలన
కాంతారావు, రాజశ్రీ, వాణిశ్రీ
రేట్లు: 0-50, 1-00, 1-40, 1-80
సోమవారం నుండి:
"రాముడు భీముడు"

ప్రభాత్-హైదరాబాద్
(శుక్ర, శని, ఆదివారములు)
ఉదయం 11 00 గంటలకు
నీలునామా
(తెలుగు)
కాం: జగ్గయ్య, పద్మనాభం, కృష్ణకుమారి, గీతాంజలి, వగైరా

ప్యారిస్, జర్మనీ, బీరట్, లండన్‌లలో చిత్రీకరించిన
మహత్తర సంగీతమయ చిత్రం
కపూర్ ఫిల్మ్స్:
"నైట్ ఇన్ లండన్"
(ఈస్ట్‌మన్ కలర్)
మాలాసిన్హా, విశ్వజిత్, అన్వర్, హెలెన్, జానీవాకర్
దర్శకత్వం: బ్రిజ్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
జంటనగరాల్లో అతిత్వరలో మీముందు
—జగత్‌పిక్చర్స్ రిలీజ్

13వ వారం
ఎ.వి.ఎమ్ వారి
దోకలియా
విఠల్-హైదరాబాద్ రాజంతా-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3-00, 6-15 9-30
లక్ష్మి సాదియా లిబర్టీ సింధ్ సంగమ్
గుల్బర్గా బారామతి కాంచేడ్ బాలాపూర్ బీదర్
త్వరలో రిలీజ్

బెంగాల్ ఐక్యసంఘటనలో క్రాంతిదళ్ కొనసాగుతుందని రాష్ట్ర శాఖ నాయకుల ప్రకటన

కలకత్తా, మే 22 (యు.ఎస్.ఐ)

ఐక్యసంఘటనను పరిరక్షించి పటిష్టం చేయగలమని మార్క్సిస్టు పార్టీతో కలసి వారుచేసిన ప్రకటనను దృఢంగా అనుసరిస్తామని భారతీయ క్రాంతిదళ్ రాష్ట్ర శాఖ నాయకుడు శ్రీ నుకుమార్ రాయ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

బెంగాల్ ఐక్యసంఘటనకుండి క్రాంతిదళ్ వైదొలగే ప్రసక్తేలేదని శ్రీ రాయ్ అన్నారు.

సంయుక్త ప్రకటన గురించి క్రాంతిదళ్ కేంద్ర సంస్థ అధ్యక్షుడు శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా మొన్న ఇక్కడ విస్మయం ప్రకటించి, ఆ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ రాయ్ పై విధంగా అన్నారు.

ఐక్యసంఘటన మండి వైదొలగడం బెంగాల్ క్రాంతిదళ్‌కు సాధ్యంకాదని రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ అజయ్ ముఖర్జీ, ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్ ధారా శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హాకు స్పష్టం చేశారని శ్రీ రాయ్ వివరించారు.

బెంగాల్ క్రాంతిదళ్ వచ్చేవారం 3న సమావేశమైనప్పుడు తదితర విషయాలతోపాటు సంయుక్త ప్రకటనను కూడా చర్చించి ధ్రువీకరించ గలదని శ్రీ రాయ్ అన్నారు

ఐక్యసంఘటనను పటిష్టంచేసే విషయంపైనే ఆర్. ఎస్. పి నాయకులు శ్రీ క్షితీష్ చౌధురి ప్రభృతులు శ్రీ అజయ్ ముఖర్జీని ఇటీవలకలసి చర్చలు జరిపారు.

క్రాంతిదళ్ కేంద్రకార్యవర్గ తీర్మానంవల్ల మార్క్సిస్టుపార్టీలో కలిగిన అనుమానాలను శ్రీ అజయ్ ముఖర్జీ తొలగించారని ఐక్యసంఘటన కన్వీనర్ శ్రీ సుదీన్‌కుమార్ ప్రకటించారు.

కృష్ణనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ ఉపఎన్నికలో ఐక్యసంఘటనఅభ్యర్థి ఓటమి గురించి ప్రస్తావిస్తూ స్థానికంగా ఉన్న అభివృద్ధినిరోధకులు స్వప్రయోజన పరులు కాంగ్రెసుకు అండగా చేరారనీ, ఐక్యసంఘటన పాలనలో వారి ఆటలుసాగవనిభావించినందు నేవారాలాలో చేరారని ఆయన అన్నారు.

ఐ.ఎన్.టి.యు.సి. కార్మిక సంఘాలకు అధిక ప్రాబల్యం

శ్రీ జి.సంజీవరెడ్డి వివరణ

హైదరాబాద్, మే 23

కేంద్రప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ కార్మికసంఘాలలో ఐ.ఎన్.టి.యు.సికి ఎక్కువప్రాబల్యం ఉన్నట్లు స్పష్టమైనదని ఐ ఎన్. టి. యు. సికి రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ జి. సంజీవ రెడ్డి ఒకప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్రప్రభుత్వ లెక్కల ప్రకారం ఐ ఎన్.టి.యు.సి అనుబంధ సంఘాల కార్మికులసంఖ్య 75,024 ఎ.ఐ.టి.యు.సి అనుబంధ సంఘాల కార్మికులసంఖ్య 65 388 హిందుమజూర్ అనుబంధ సంఘాల కార్మికులు 887మంది

పై వివరాలదృష్ట్యా ప్రభుత్వం వెలకొల్పే వివిధ సంఘాలలో ఐ ఎన్.టి.యు.సికి ఎక్కువ ప్రాతినిధ్యం ఇవ్వాలని శ్రీ సంజీవరెడ్డి కోరారు.

కల్వకుర్తిలో వెయ్యి మంది ఎస్.ఎస్.పి. పలంటీర్ల సత్యాగ్రహం

మహబూబ్‌నగర్, మే 23

కల్వకుర్తి తాలూకాఆఫీసువద్ద గత మంగళవారంనాడు వెయ్యి మంది సంయుక్త సోషలిస్టుపార్టీకార్యకర్తలు సత్యాగ్రహం చేశారు. దేశవ్యాప్తంగా పార్టీ సాగిస్తున్న ఉద్యమ సందర్భంగా ఈ సత్యాగ్రహం జరిగింది

ఊరేగింపు అనంతరంసోషలిస్టు కార్యకర్తలు సభ జరిపారు. ఎస్.ఎస్.పి నాయకుడు శ్రీ వి. సత్యనారాయణరెడ్డిసభకు అధ్యక్షత వహించారు.

జలంధర్ జనసంఘ నాయకుని అరెస్టు

జలంధర్, మే 23 (యు. ఎన్. ఐ)

జలంధర్ నగర జనసంఘశాఖ అధ్యక్షుడు డాక్టర్ దుర్గాదత్ జ్యోతి నిన్న రాత్రి ఆయన ఆసుపత్రిలో ఉండగా అరెస్టుచేశారు ప్రజలను హింసాకాండకు రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారన్న ఆరోపణపై ఆయనను అరెస్టు చేశారు

నగరంలో నేడు

అక్కినేని సాంస్కృతిక కళాసమితి ఆధ్వర్యాన సాయంత్రం 6-30లకు రవీంద్రభారతిలో శ్రీ కమిడిపాటి రాధాకృష్ణ రచించిన "ఇదేమిటి" నాటకాన్ని ప్రదర్శిస్తారు.

* * *

హిమాయత్‌నగర్‌లోని "ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్"లో సాయంత్రం 6 గంటలకు పానెల్ డిస్కషన్ శ్రీ వి.వి.ఆర్. విఠల్ "రాష్ట్ర స్థాయిలో ప్రణాళిక"అనే విషయంపై పాల్గొంటారు

* * *

సికింద్రాబాద్‌లోని రామకృష్ణపురం (పికెట్ లో శ్రీ ప్రసన్న హనుమాన్ దేవస్థానం వద్ద శ్రీ ప్రసన్నాంజనేయ మహిళా భజన మండలి వారు శ్రీ ప్రసన్నాంజనేయ జయంత్యుత్సవ భజన కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తారు.

చాదర్‌ఘాట్ వంతెన రెండురోజుల మూసివేత

హైదరాబాద్, మే 23

ఈనెల 27,28 తేదీలలో చాదర్‌ఘాట్ వంతెనపై మరమ్మతులు జరుపుతున్న కారణంగా పై రెండు రోజులలో ఆవంతెనపై వాహనాల రాకపోకలను రద్దుచేశారు. నయాపూల్ మార్గంగా వాహనాలు వెళ్ళవచ్చు.

సింహళంలో గువెరా అభిమానుల ఉద్యమం

కొలంబో, మే 23 (యుఎస్ఐ)

క్యూబా విప్లవ కారుడు చెగువెరా అభిమానులు కొందర సింహళంలో ఒక కొత్త తరహా వామపక్షోద్యమం ప్రారంభిస్తున్నారు గువెరా ప్రసంగాలను అచ్చువేసి వాటిని పంచుతున్నారు.

జాలరుల అరెస్టు

మధురై, మే 23 (యు ఎస్ ఐ)

రామేశ్వరం ద్వీపంవద్ద నిన్నకొట్టాట జరిగిన సందర్భంలో 116 మంది జాలరులను పోలీసులు అరెస్టుచేశారు. జాలరులు గుంపుకూడి సాయుధులై ఇద్దరు జాలరుల ఇళ్ళపైకి దొమ్మికి వెళ్ళారని తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ ఎస్.ఎస్.పి చైర్మన్ రాజీనామా

గ్వాలియర్, మే 23 (పిటిఐ)

మధ్యప్రదేశ్ సంయుక్త సోషలిస్టు పార్టీ చైర్మన్ శ్రీ జగన్నాథ్ ప్రసాద్ మిలింద్ పార్టీ అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చారు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గంలోనిఇద్దరు ఎస్.ఎస్.పి సభ్యులను ఉపసంహరించుకోవలసినదిగా పార్టీజాతీయమండలి పిలుపులో ఇచ్చిన ఆదేశాన్ని అమలుచేయబోవడం పట్లనిరసనగా పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చానని ఆయన అన్నారు.

వి. వి. ఆర్. వి. రావు నగర సందర్శన కార్యక్రమం

హైదరాబాద్, మే 23

రవాణా, హోటళ్ళ విమానాల కేంద్ర మంత్రి ప్రొఫెసర్ వి. వి ఆర్. వి. రావు ఈ నెల 30 వ తేదీ సా॥ 7-5 గంటలకు విమానంలో బొంబాయినుంచి హైదరాబాదుకువచ్చి మర్నాడు రాత్రి 7-40 గంటలకు విమానంలో బొంబాయికి బయలుదేరుతారు, ఆయన నగరంలో లేక్‌వ్యూ అతిథి గృహంలో మకాంచేస్తారు.

కారుప్రమాదంలో కేంద్ర హోం మంత్రి పి. ఏ. కు గాయాలు

పూనా మే 23 (యుఎస్ఐ)

కేంద్ర హోం మంత్రి పర్సనల్ అసిస్టెంట్ శ్రీ ప్రసాద్ డోంగ్రే ఇక్కడికి పదిహేనుమైళ్ళదూరంలోని దేహూరోడ్ వద్ద కారుప్రమాదంలో గాయపడ్డారు. శ్రీ డోంగ్రేకు మోకాలు ఎముక విరిగింది.

జూన్ 5న నగరానికి వాజిపేయీ రాక

హైదరాబాద్, మే 23

జనసంఘ అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీ వాజిపేయి జూన్ 5వ తేదీన భువనగిరి, జనగామ, వరంగల్ సందర్శిస్తారు. 5వ తేదీన రాత్రి నగరంలోజరిగే బహిరంగసభలో ప్రసంగిస్తారు.

నూనెగింజల మార్కెట్

హైదరాబాద్, మే 23 (పి.టి ఐ)

ఆముదాలు 91-00
ఆముదం 19-50
వేరుసెనగ 100-00
వేరుసెనగనూనె 25-50
తెలకపిండి 84-25

ఆకాశవాణి

శనివారం 25-5-1968

హైదరాబాద్-ఎ

405.4 మి (740 కిలోసై)
62.50 మీ (4800 కిలోసై)
ఉ॥ 6-30 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోసై)
ఉ॥ 8-00 నుండి 8-30 వరకు
30.86 మీ (9720 కిలోసై)
మ॥ 12-30 నుండి సా॥ 2-30వరకు
62.50 మీ (4800 కిలోసై)
సా॥ 5-55నుండి రా॥ 10-40 వరకు

ఉ॥6-30వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 7-35 వాద్యసంగీతం 7-45 భక్తి కీర్తనం 7-55 సూక్తిముక్తావళి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 జె. విజయలక్ష్మి గాత్రం 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 జె విజయలక్ష్మి గాత్రం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, చిత్రసీమ 2-30 బాలానందం 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-55స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు, వినోద సంగీతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుపాట 7-30 చిత్రసీమ 7-45 నాటిక 8-00 సంగీత చర్చ 8-30 ఇ. నాగభూషణ్ గాత్రం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 గానమృత 10-00 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 హిందీలో వార్తలు 11-10వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ (900 కిలోసై)
సా॥ 5-55 నుండి రా॥ 10-40 వరకు
శనివారములు మాత్రము

సా॥ 5-55 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మి (930 కిలోసై
సా॥ 5-55 నుండి రా॥ 10-40 వరకు

హైదరాబాద్-బి

288 మి (1060 కిలోసై)
మ॥ 2-00 చిత్రపటాలు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కన్నడ కార్యక్రమము 2-45 మరాటీ కార్యక్రమము 3-10 ప్రసార సమాప్తి

7-30 వి.జి కోర్గ్: వయొలిన్ 8-40 శాస్త్రీయ సంగీతం కుమారి గంధర్వ 9-00 చిత్రపటాలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమం 10-00 జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మి (840 కిలోసై)
ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 వాద్యసంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (దేశభక్తి గీతం) 7-30 పాలవెల్లి పిల్లల కార్యక్రమము 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥12-30 కార్మికులకార్యక్రమము హైదరాబాద్ నుండి రిలే) 1-00 వాద్యబృందము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములోవార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సంప్రదాయ సంగీతం 6-30 సెంబై వైద్యనాథ భాగవతర్ 7-00 తెలుగులో వార్తలు 7-15 చిత్రసీమలు 7-45 సంధ్యారాగం నాటిక 8-00 కల్పలత శ్రోతలు కోరినపాటలు 8-40 లలిత సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండి రిలే 9-30 ప్రకటింపబడును 10-00 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 జనగణమన, ప్రసార సమాప్తి.

అప్సర-(లాల్ దర్వాజ, హైదరాబాద్)
నేటి నుండి మే 26వ తేదీ
ఆదివారం వరకు
రోజూ ఉ: 11 30 గంటలకు
భైదీ కన్నయ్య
కాంతారావు, రాజశ్రీ, రాజసులోచన
రేలంగి, గుమ్మడి

రాజేశ్వర్-సికిందరాబాద్
(శుక్ర, శని, ఆదివారములు)
ఉదయం 11 00 గంటలకు
ఆప్తమిత్రులు
(తెలుగు)
కా: యన్. టి. రామారావు, కాంతారావు, రేలంగి, కృష్ణకుమారి వగైరా

నేడే మధ్యాహ్నం
2 45 గంటలకు విడుదల
అప్సర
(లాల్ దర్వాజ, హైద్రాబాద్)
రోజూ 3 ఆటలు; 2-45, 6-00, 9-30
మ.ని.ఎమ్స్:
అవేకళ్ళు
(ఈస్ట్‌మన్ కలర్)
కృష్ణ, కాంచన, పద్మనాభం, రాజశ్రీ, రమణారెడ్డి, నాగభూషణం

6 వ సంయుక్త వారం
ప్రేక్షకులు ప్రముఖంగా పొగడుచున్న చిత్రం

పద్మశ్రీ ఎస్. వి. రామారావు
ఎస్. వి. రంగారావు, జమున, పద్మనాభం, రేలంగి, మాస్టర్ రాజ్‌కుమార్.
దర్శకత్వం:
ఎ.సి. త్రిలోక్ చందర్ ఎమ్. ఎ
దీపక్ ప్యారడైజ్
హైదరాబాద్ సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
రామా అశోక్
వరంగల్ నిజామాబాద్
వెంకటలక్ష్మి నాగేశ్వర్
ఖమ్మం కొత్తగూడెం
మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్ రిలీజ్

హాస్యరస ప్రధానమైన చిత్రాన్ని నేడేచూచి ఆనందించండి

శ్రీశ్రీశ్రీ
మర్యాద రామన్న
చిత్రాణి
సికిందరాబాద్
రోజూ 3 ఆటలు:
2-30, 6-00, 9 30

15వ సంయుక్త వారం!



పద్మశ్రీ ఎ. నాగేశ్వరరావు రాజశ్రీ, భారతి, రేలంగి, మాస్టర్ కాంతం
గుమ్మడి, చలం,
ప్రభాత్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
ప్రభాత్-ఖమ్మం

బ్రహ్మాండమైన 2వ సంయుక్త వారం!



సాగర్ రాజేశ్వర్ సరోజ్
హైదరాబాద్ సికిందరాబాద్ వరంగల్
సుందర్-ఖమ్మం
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
గమనిక: కాంప్లిమెంటరీలు చెల్లవేరవు

10వ సంయుక్త వారం
పిల్లలూ పెద్దలు ఎంతో ఆనందించే అత్యుత్తమ చిత్రం

(కొంతభాగం రంగులలో)
ఎస్. వి. రంగారావు, జానకి, నాగభూషణం, కాంచన, రామకృష్ణ, జయంతి, చలం, శాంతశ్రీ
అశోక్-హైదరాబాద్ అంజలి-సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-00
చంద్రకాంత్-రాయచూర్
కాంప్లిమెంటరీలు పూర్తిగా నిరాకరించబడును
—సిందెవర్స్ వారి అండ్ కంపెనీ రిలీజ్

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. E. Editor: Gora Sastry.